

# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

కరీంనగర్

పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల

బుధవారం 6 నవంబర్ 2024 13పేజీలు


## మిల్లర్లు ధాన్యం దించుకోకుంటే తాత్కాలిక గోదాములకు తరలించాలి

సూర్య రాజన్న సిరిసిల్ల

- జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ
- రైతుల నుంచి మద్దతు ధరపై నాణ్యమైన ధాన్యాన్ని పూర్తిస్థాయిలో కొనుగోలు
- ధాన్యం కొనుగోలు పై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్

2లో



## నేటి నుంచి కుటుంబాల సర్వే

సూర్య, హుజురాబాద్

రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా రూపొందించిన సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వేలో భాగంగా ఈనెల 6 నుండి హుజురాబాద్ మున్సిపల్ పరిధిలో కుటుంబాల లెక్కింపు కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు హుజురాబాద్ మున్సిపల్ కమిషనర్ సల్వాది సమ్మయ్య తెలిపారు. హుజురాబాద్ మున్సిపల్ పరిధిలోని 30 వార్డులను 2011 జనాభా లెక్కల ప్రకారం 63 బ్లాకులుగా విభజించినట్లు ఆయన తెలిపారు. ఒక్కొక్క బ్లాక్ కు ఒక్కొక్క ఎమ్యునరేటర్ ను నియమించినట్లు ఆయన తెలిపారు. వీరిని పర్యవేక్షించడానికి గాను ఆరుగురు సూపర్ వైజర్లలను నియమిఒచినట్లు ఆయన తెలిపారు.



2లో

### రాహుల్ 6 గ్యారంటీలపై

## సమాధానం చెప్పే దమ్ముందా

- ఏం సాధించావని మహారాష్ట్ర ఎన్నికల్లో తెలంగాణ కాంగ్రెస్ యాడ్స్ ఇస్తోంది
- కేంద్ర హెూంశాఖ సహాయక మంత్రి బండి సంజయ్ కుమార్
- రుద్రంగిలో 22 లక్షల రూపాయలతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన

సూర్య రుద్రంగి

కాంగ్రెస్ అధినేత రాహుల్ గాంధీ ఇయాళ ఏం ముఖం పెట్టుకొని తెలంగాణ రాష్ట్రానికి వస్తున్నారని, వంద రోజుల్లో 6 గ్యారంటీలు అమలు చేస్తానని హామీ ఇచ్చి మోసం చేశారని, రాష్ట్రానికి వస్తున్న రాహుల్ గాంధీ 6 గ్యారంటీలపై సమాధానం చెప్పే దమ్ముందా అని కేంద్ర హెూంశాఖ సహాయక మంత్రి బండి సంజయ్ కుమార్ ప్రశ్నించారు. రుద్రంగి మండల కేంద్రంలో మంగళవారం బీజేపీ జిల్లా అధ్యక్షులు ప్రతాప రామకృష్ణ, రాష్ట్ర నాయకులు చెన్నమనేని వికాస్ రావుతో కలిసి 22 లక్షల విలువైన ఎంపీ నిధులు, ఈజీఎస్ నిధులతో వెజిటెబుల్ మార్కెట్, మరుగుదొడ్ల పనులకు కేంద్ర హెూంశాఖ సహాయక మంత్రి బండి సంజయ్



కుమార్ శంకుస్థాపన చేసి స్థానిక లక్ష్మీనరసింహ స్వామి ఆలయంలో ప్రత్యే పూజలు చేశారు. అనంతరం బతుకమ్మకుంట రోడ్లో ఈజీఎస్ నిధులతో నిర్మించిన సీసీ రోడ్డును ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ (మిగతా 2లో)



## బద్ది పోచమ్మకు బోనాల వెల్లువ

సూర్య వేములవాడ

2లో





## యథేచ్ఛగా మట్టి రవాణా

2లో

- చూసి చూడనట్లుగా వ్యవహరిస్తున్న అధికారులు

సూర్య, ఎల్లారెడ్డిపేట



# మిల్లర్లు ధాన్యం దించుకోకుంటే తాత్కాలిక గోదాములకు తరలించాలి

**సూర్య రాజన్న సిరిసిల్ల**

రైస్ మిల్లర్లు ధాన్యం దించుకొని పక్షంలో వెంటనే తాత్కాలిక (ఇంటర్మీడియట్) గోదాములకు సదరు ధాన్యాన్ని తరలించాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ సంబంధిత అధికారులను ఆదేశించారు.మంగళవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ లతో కలిసి సంబంధిత అధికారులతో ధాన్యం కొనుగోలు పై సమీక్ష నిర్వహించారు. జిల్లాలో కొనుగోలు కేంద్రాల వారిగా ఇప్పటి వరకు ఎంత ధాన్యం కొనుగోలు చేశారు, లోడింగ్ ఎలా జరుగుతుంది, అవసరమైన వాహనాలు సిద్ధంగా ఉన్నాయా మొదలగు వివరాలను జిల్లా కలెక్టర్ తెలుసుకున్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ మాట్లాడుతూ, రాజన్న సిరిసిల్ల జిల్లాలో రైతుల దగ్గర నుంచి ధాన్యం కొనుగోలు కోసం మొత్తం 248 కొనుగోలు కేంద్రాల ఏర్పాటుకు ప్రణాళికలు తయారు చేయగా,ఇప్పటి వరకు 246 కొనుగోలు కేంద్రాలు ప్రారంభించడం జరిగిందని



అన్నారు.నాణ్యత ప్రమాణాలు గల ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలలో మద్దతు ధర పై కొనుగోలు చేయాలని, కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటనే సంబంధిత రైస్ మిల్లులకు తరలించే విధంగా కార్యాచరణ అమలు చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.జిల్లాలో ఎక్కడైనా రైస్ మిల్లర్లు ధాన్యం దించు కోవడానికి ఇష్టపడని పక్షంలో వెంటనే ప్రభుత్వం గుర్తించిన తాత్కాలిక (ఇంటర్మీడియట్) గోదాములకు సదరు ధాన్యాన్ని తరలించేలా పౌరసరఫరాల శాఖ అధికారి, పౌరసరఫరాల సంస్థ మేనేజర్ చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.సిరిసిల్ల జిల్లా అప్పెరల్ పార్కు లోని గోదాములను తాత్కాలిక (ఇంటర్మీడియట్) గోదాములగా గుర్తించామని, మిల్లర్లు దాన్యం దించుకొని పక్షంలో ఇక్కడికి తరలించాలని, రైస్ మిల్లు వద్ద ఆరు గంటలకు మించి ధాన్యం వెయిట్ చేయడానికి వీలు లేదని జిల్లా కలెక్టర్ అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.దాన్యం కొనుగోలు పై ప్రభుత్వం పట్ల సానుకూలత వచ్చే విధంగా అధికారులు పని చేయాలని,కొనుగోలు చేసిన ధాన్యం, రైతులకు సకాలంలో చెల్లింపులు, సన్న రకం ధాన్యానికి బోనస్ మొదలగు వివరాలను ప్రతి రోజు అందించాలని అన్నారు. అనంతరం వరి ధాన్యం కొనుగోలు సన్న రకం ధాన్యానికి 500 బోనస్ అందింసిచే గోడప్రతి ని ఆవిష్కరించారు. ఈ సమీక్షా సమావేశంలో అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ ,డి.ఆర్.డి. ఓ. శేషాద్రి , డి.సి.ఎస్.ఓ. వసంత లక్ష్మి, డి.ఎం. సివిల్ సప్లై రజిత, డి.సి.ఓ. రామకృష్ణ , డి.ఎం.సి. మెప్మ రాజేశం , డి.సి.ఎం.ఎస్. సెంటర్ ఇన్చార్జి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# బద్ది పోచమ్మకు బోనాల వెల్లువ

**సూర్య వేములవాడ**

వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామివారి అనుబంధ ఆలయమైన బద్ది పోచమ్మ ఆలయంలో మంగళవారం భక్తుల రద్దీ నెలకొంది. రాజన్నను దర్శించుకున్న భక్తులు అమ్మవారిని దర్శించుకొవడం ఆనవాయితీ. భక్తులు డప్పుచప్పుళ్ల మధ్య నెత్తిపై బోనం ఎత్తుకొని అమ్మవారికి ఆలయంకు చేరుకున్నారు. క్యూలైన్లలో వేచివుండి బోనాల నైవేద్యాలు సమర్పించి అమ్మవారిని దర్శించుకున్నారు. అనంతరం అమ్మవారికి ఓడిబియ్యం, కల్లుసాగ మొక్కులు చెల్లించుకున్నారు. అధిక సంఖ్యలో భక్తులు రావడంతో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఈవో వినోద్ రెడ్డి పర్యవేక్షించారు. వారి వెంట అనుబంధ ఆలయం పర్యవేక్షకులు వెంకట ప్రసాద్, ఇన్స్పెక్టర్ రాజేశ్వర్, పిఆర్ఓ ఎడ్ల శివ, సాయిలు ఉన్నారు.



### కులగణన దేశంలోనే చారిత్రాత్మకం

# సర్వేను ప్రజలంతా విజయవంతం చేయాలి

### - కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ ఆదేశాల మేరకు ఈనెల 6 నుంచి తెలంగాణ వ్యాప్తంగా కులగణన ప్రారంభం కానుందని, ఈ సర్వే దేశంలోనే చారిత్రాత్మకంగా నిలుస్తుందని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు పేర్కొన్నారు. మంగళవారం వెలిచాల రాజేందర్ రావు మీడియాతో మాట్లాడుతూ ప్రతి కాంగ్రెస్ కార్యకర్త, నాయకులు ఈ సర్వేను విజయవంతం చేసేందుకు కృషి చేయాలని సూచించారు. ప్రజల జీవితాల్లో మరింత వెలుగులు నింపేందుకే ఈ సర్వేను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్నదని తెలిపారు. సర్వేకు ప్రజలంతా సహకరించాలని, ప్రతి ఒక్కరి వివరాలు నమోదు చేసుకోవాలని కోరారు. సమాజంలోని సంపదను అన్ని వర్గాలకు సమానంగా పంచాలన్నదే రాహుల్ గాంధీ సిద్ధాంతమని, అందుకోసమే కాంగ్రెస్ ప్రభుత్వం కులగణన చేపడుతున్నదని చెప్పారు.తెలంగాణలో నిర్వహిస్తున్న కుల గణన దేశంలోనే రోల్ మోడల్ గా నిలవబోతున్నదని తెలిపారు. పెండింగ్ లో ఉన్న దశాబ్దాల ప్రజల కలను కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేరుస్తున్నదని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం సంవత్సరాలుగా జన గణన చేపట్టకుండా నిర్లక్ష్యం చేస్తున్నదని మండిపడ్డారు. తెలంగాణ ప్రభుత్వం కులగణన నిర్వహిస్తుండడంతో కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి పెరుగుతుందని తెలిపారు. తప్పకుండా కేంద్ర ప్రభుత్వం దిగివచ్చి దేశవ్యాప్తంగా కులగణన చేపట్టే పరిస్థితి



వస్తుందని చెప్పారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క ఈ కార్యక్రమాన్ని అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపడుతున్నారని పేర్కొన్నారు. సర్వే తో సమాజంలో ఉన్న అన్ని వర్గాలకు సమన్యాయం, సమాన హక్కులు లభిస్తాయని, ఏ ఒక్కరికీ నష్టం కలుగకుండా చూడడమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని తెలిపారు. ఊరూరా కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు, ప్రజా ప్రతినిధులు ఈ సర్వేలో భాగస్వాములు కావాలని సూచించారు. ప్రభుత్వ లక్ష్యాన్ని నెరవేర్చేందుకు కృషి చేయాలని పేర్కొన్నారు. ప్రజలు ఎలాంటి ఇబ్బందులు పడకుండా సహాయ సహకారాలు అందించాలని వెలిచాల రాజేందర్ రావు కోరారు.

# అర్ధాంతరంగా నిలిపి వేసిన రోడ్డు పనులను వెంటనే పూర్తి చేయాలి

### - బి ఆర్ ఎస్ నాయకులు ఆకుల మధుసూదన్

**సూర్య గంగాధర**

కొండాపూర్ నుండి విలసాగర్ వరకు వయా గంగాధర మండలం చిన్న ఆచంపల్లి వరకు నిలిపి వేసిన రోడ్డు పనులను వెంటనే ప్రారంభించాలని బిఆర్ఎస్ నాయకులు ఆకుల మధుసూధన్ అన్నారు. మదురానగర్ ఎక్స్ రోడ్డు చౌరస్తాలో మంగళవారం విలేకరుల సమా వేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం 2022 సంవత్సరంలో ఆర్ అండ్ బి శాఖ ద్వారా 2కోట్ల 76 లక్షల రూపాయల నిధులను మంజూరు చేసిందని,ఇట్టి



పనులను పూర్తి చేయడానికి శ్రీ శ్రీనివాస కన్స్ట్రక్షన్ కంపెనికి పనులను అప్పగించి ఒదని కానీ ఇట్టి కంపెనీ వారు అచంపల్లి నుండి విలాసాగర్ వరకు కేవలం 3 కిలో మీటర్ల లోపు మేరకే పనులు చేసి అర్ధాంతరంగా పను లను నిలిపి వేసినారన్నారు .మిగిలిన 12 వందల మీటర్ల మేర రోడ్డు చిన్న ఆచంపల్లి వరకు పను లను చేయకుండా నిలిపి వేసినార న్నారు .నిధు లు ఉండి కూడా కాంట్రాక్టర్ పనులను ఎందుకు చేయడం లేదని ప్రశ్నించారు. తక్షణమే ఆర్ అండ్ బి అధికారులు స్పందించి మిగిలిన పను లను పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు కంకణాల విజేందర్ రెడ్డి.మెచినేని నవీన్ రావు, వేముల దామోదర్జో,గు సాగర్.బి ఆర్ ఎస్ నాయకులు రామిడి సురేందర్, అంజి,అఖిల్ బిఅరెస్ నాయకులు పాల్గొన్నారు.

# రాహుల్ 6 గ్యారంటీలపై సమాధానం చెప్పే దమ్ముందా

(మొదటి పేజి తరువాయి)

దేశమంతా పాదయాత్ర చేశానని చెప్పుకునే రాహుల్ గాంధీకి ధైర్యముంటే 6 గ్యారంటీలపై తెలంగాణలో పాదయాత్ర చేయాలన్నారు. ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలపై సమాధానం చెప్పిన తరువాతే రాహుల్ గాంధీ తెలంగాణకు రావాలన్నారు. నా పాదయాత్రలో మూసి వద్దకు వెళ్లిన విషం కక్కుతున్న నీళ్లను కళ్లారా చూసిన మూసిని ప్రక్షాళన చేయాలని బీజేపీ మొదటి నుండి కోరుతుంది కానీ ఆ పేరుతో పేదల ఇండు కూల్చొదన్నదే మా డిమాండ్ అన్నారు. మూసిని అడుపెటుకొని లక్షన్నర కోట దోపిడీని ఆపాలన్నదే తమ లక్ష్యమన్నారు. అప్పుల్లో తెలంగాణ ప్రభుత్వం ఉందని మంత్రులు చెప్పుతూనే మళ్లీ లక్షన్నర కోట్లు అప్పు తెచ్చి జనంపై రుద్దడం ఎంత వరకు కరెక్టు అన్నారు. కాంగ్రెస్ అగ్రనేత కుటుంబానికి కాంట్రాక్ట్ కట్టబెట్టడానికి తెలంగాణ ప్రజల జీవితాలను ఫణంగా పెడుతారన్నారు. ఎన్నికల హామీలో కర్నాటక, తెలంగాణ ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్ పార్టీ మహారాష్ట్రలోను దొంగ హామీలతో ఓట్లు దండుకోవాలని చూస్తుందన్నారు. 6 గ్యారంటీలు అమలు కాలేదు. రుణమాఫీ పూర్తి కాలేదు ఇంకా 20లక్షల మంది రైతులకు రెండు లక్షల పైన రుణమాఫీ చేయాల్సి ఉందని వ్యవసాయ శాఖ మంత్రే ప్రకటించిండు, కానీ తెలంగాణలో రుణమాఫీ చేసినట్లుగా, 6 గ్యారంటీలు అమలు చేస్తున్నట్లుగా, ఎంతో అభివృద్ధి చేసినట్లుగా గొప్పలు చెప్పుకుంటూ మహారాష్ట్రలో అన్ని పేపర్లకు యాడ్స్ ఇవ్వడం సిగ్గు చేటన్నారు. తెలంగాణ సమాజం కాంగ్రెస్ మోసాలను గ్రహించాలని కోరారు. శంషాబాద్లో ఆంజనేయ స్వామి ఆలయంపై దాడి అమానుషమన్నారు. హిందు ఆలయాలపై వరుస దాడులు జరుగుతున్న సీఎం పట్టించుకోవడం లేదని, హిందువులంతా రోడ్డెక్కే పరిస్థితి తెచ్చుకోవద్దన్నారు. తక్షణమే దుండగులను అరెస్టు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సెస్ డైరెక్టర్ ఆకుల గంగారాం, లక్ష్మీనరసింహ స్వామి ఆలయ కమిటీ చైర్మన్ కొమురె శంకర్, బీజేపీ నాయకులతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# నేటి నుంచి కుటుంబాల సర్వే

**సూర్య, హుజురాబాద్**



ఎమ్యునరేటర్లు వారికి కేటాయించిన ప్రాంతంలో ఇంటింటికి తిరిగి కుటుంబాల లెక్కింపు చేస్తారని, వారు వెళ్లిన ప్రతి ఇంటికి కుల గణన సర్వే స్టిక్కర్ అతికిస్తారని అన్నారు. కుటుంబాల సర్వే అనంతరం ఈనెల 10 నుండి అసలు సర్వే ప్రారంభమవుతుందని ఆయన తెలిపారు. ఈ సర్వేకు మున్సిపల్ పరిధిలోని ప్రజలు సహకరించాలని కోరారు.

**హుజురాబాద్ మండలంలో 78 బ్లాక్ ల ఏర్పాటు**

**-ఎంపీడీవో సునీత**

హుజురాబాద్ మండలంలోని 19 గ్రామాలలో బుధవారం నుండి సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వే నిర్వహించడానికి మండలాన్ని 78 బ్లాక్ గా విభజించినట్లు హుజురాబాద్ మండల పరిషత్ అభివృద్ధి అధికారిణి తూర్పాటి సునీత అన్నారు. హుజురాబాద్ మండలంలో సర్వే చేయుటకు గాను 78 మంది ఎన్యుమరేటర్లను ఎంపిక చేసినట్లు ఆమె తెలిపారు. 10 బ్లాక్ లకు ఒక సూపర్ వైజర్ ను ప్రభుత్వం నియమించిందని, హుజురాబాద్ మండలంలో 8 మంది సూపర్ వైజర్లు ఉన్నారని ఆమె తెలిపారు. ప్రతిరోజు సర్వే చేసిన అనంతరం వాటి రిపోర్టును మండల పరిషత్ కార్యాలయంలో అధికారులకు నివేదించాల్సి ఉంటుందని ఆమె తెలిపారు. హుజురాబాద్ మండల మోడల్ ఆఫీసర్ గా హుజురాబాద్ ఆర్డీవో రమేష్ బాబు వ్యవహరిస్తారని ఆమె తెలిపారు.

# యథేచ్ఛగా మట్టి రవాణా

**సూర్య, ఎల్లారెడ్డిపేట**



ఎల్లారెడ్డి పేటలో మట్టి అక్రమ రవాణా యథేచ్ఛగా సాగుతోంది. నాయకుల కనుసన్నల్లో పెద్దఎత్తున జరుగుతోంది. సంబంధిత అధికారులెవ్వరూ పట్టించుకోక పోవడంతో గ్రామాల్లో ఎక్కడ పడితే అక్కడా ఇష్టారాజ్యంగా మట్టి అక్రమ రవాణా చేస్తున్నారు. మండలంలోని పలు గ్రామాలల్లో మట్టిని జేసీబి తవ్వి రాత్రి పగలు తేడా లేకుండా మండల కేంద్రంలో అక్రమంగా మట్టినీ తరలిస్తూ వ్యాపారం జోరుగా సాగిస్తున్నారు. సాధారణంగా అయితే రెవెన్యూ, మైనింగ్ శాఖ అధికారుల అనుమతులుండాలి. ఎటువంటి అనుమతి లేకుండానే మట్టి అక్రమంగా తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. అక్రమాలను నియంత్రించాల్సిన అధికారులు అవినీతిపరులతో కుమ్మక్కై చర్యలు తీసుకోవడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు.

# కుల గణన సర్వేలో అందరు భాగస్వాములు కావాలి

## - కాంగ్రెస్ శ్రేణులకు ఎమ్మెల్యే కవ్వంపల్లి పిలుపు

**సూర్య తిమ్మాపూర్**

కరీంనగర్ జిల్లా మానకొండూర్ శాసనసభ్యులు సత్యనారాయణ ఒక ప్రకటనలో తెలుపుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆరవ తేది నుంచి ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న కుల గణన సర్వే లో ప్రజలు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులంతా భాగస్వాములు కావాలని కవ్వంపల్లి సత్యనారాయణ పిలుపునిచ్చారు.కాంగ్రెస్ పార్టీ జాతీయ నేత, లోకసభలో కాంగ్రెస్ పక్ష నేత రాహుల్ గాంధీ ఆదేశాల మేరకు ఎనుముల రేవంత్ రెడ్డి సారథ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో ప్రతిష్టాత్మకంగా కుల గణన ను చేపడుతున్నదని ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి వివరించారు. 6వ తేదీ నుంచి ఈ నెలాఖరు వరకు నిర్వహించనున్న ఈ సర్వే కార్యక్రమానికి అవసరమైన ఏర్పాట్లను ఇప్పటికే ప్రభుత్వం పూర్తి చేసిందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. సామాజిక, ఆర్థిక, విద్య, ఉద్యోగ, రాజకీయ రంగాలపై నిర్వహించనున్న సమగ్ర సర్వే వల్ల ప్రజానీకానికి మరింత మేలు జరుగుతుందని ఆయన తెలిపారు. ఎవరికీ అన్యాయం జరుగదని, సమన్యాయం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. గ్రామ, మండల, జిల్లా, రాష్ట్ర స్థాయి అధికారుల పర్యవేక్షణలో ప్రతి ఇంటి నుంచి సమగ్ర



సమాచారాన్ని సేకరిస్తారని తెలిపారు. సర్వే అధికారుల ఇళ్ల వద్దకు వచ్చినప్పుడు కుటుంబానికి సంబంధించిన పూర్తి వివరాలు అందించాలని, సమగ్ర సమాచారాన్ని నమోదు చేయించాలని, తప్పుడు సమాచారం ఇవ్వొద్దని ఆయన కోరారు. సమాచార సేకరణ నిమిత్తం ఇల్లిళ్లు తిరిగేందుకు వచ్చే సర్వే అధికారులకు పూర్తిస్థాయిలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులంతా సహకరించి ఈ బృహత్తర కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి కోరారు.

# అర్హులైన ఉపాధ్యాయులు, పట్టభద్రులు ఓటరుగా నమోదు చేసుకోవాలి

## - డీఆర్ఓ, ఎలక్ట్రోల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్ బి. వెంకటేశ్వర్లు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

అర్హులైన ఉపాధ్యాయులు, పట్టభద్రులు ఓటరుగా నమోదు చేసుకోవాలని డీఆర్ఓ, ఎలక్ట్రోల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్ బి. వెంకటేశ్వర్లు అన్నారు. మంగళవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో ఉపాధ్యాయ సంఘాల నాయకులు, రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఉమ్మడి ఆదిలాబాద్, నిజామాబాద్ ,కరీంనగర్, మెదక్ ఎమ్మెల్సీ ఎన్నికలపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డి ఆర్ వో మాట్లాడుతూ ఈనెల 4 నాటికి ఆయా జిల్లాల్లోని 271 మండలాల్లో 2,60,044 మంది పట్టభద్రులు ఓటరుగా నమోదు చేసుకున్నారని అన్నారు. కరీంనగర్ జిల్లాలోని 16 మండలాల నుంచి ఆఫ్ లైన్



లో210, ఆన్ లైన్ లో 58657మొత్తం 58,867 మంది దరఖాస్తు చేసుకున్నారని పేర్కొన్నారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఓటర్ల కు సంబంధించి 271 మండలాల్లో 18913 మంది నుంచి ఓటరు నమోదుకు దరఖాస్తులు వచ్చాయన్నారు. కరీంనగర్ జిల్లాకు సంబంధించి 2959 దరఖాస్తులు వచ్చినట్లు పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఉపాధ్యాయ సంఘాల, రాజకీయ పార్టీల ప్రతినిధులు మాట్లాడుతూ ఓటరు నమోదులో తలెత్తుతున్న ఇబ్బందులను అధికారుల దృష్టికి తీసుకెళ్లగా.. పరిష్కరిస్తామని డీఆర్ఓ పేర్కొన్నారు. రెసిడెన్షియల్ ఉన్నచోట దరఖాస్తు చేసుకోవాలన్నారు.ఈ సమావేశంలో ఆర్డీవో మహేశ్వర్, జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి పవన్ కుమార్, కలెక్టరేట్ ఏవో సుధాకర్, రాజకీయ పార్టీల ప్రతినిధులు మడుపు మోహన్ చారి(కాంగ్రెస్), సత్తినేని శ్రీనివాస్ (బీఆర్ఎస్), సిరిసిల్ల అంజయ్య( బీఎస్పీ ), నాంపల్లి శ్రీనివాస్(బిజెపి), ఎం వాసుదేవ రెడ్డి సిపిఐ (ఎం), కళ్యాణపు ఆగయ్య (టీడీపీ), వివిధ ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# సీఎం చిత్రపటానికి విద్యార్థుల పాలాభిషేకం

**సూర్య జమ్మికుంట**

విద్యార్థులకు నాణ్యమైన పౌష్టికాహారం అందించాలనే ఉద్దేశంతో కాంగ్రెస్ ప్రభుత్వం ఎస్సి ,ఎస్టి ,బీసీ ,మైనార్టీ, మహిళా సంక్షేమ వసతి గృహాల్లో చదువుతున్న నిరుపేద విద్యార్థుల కోసం 40% డైట్, కాస్మోటిక్స్ చార్జీలను పెంచి ,మరింత మంచి పౌష్టికాహారం అందించేందుకు కొత్త డైట్ ను సిద్ధం చేసింది. ఇందుకు కృతజ్ఞతగా జమ్మికుంట లోని బాలుర వసతి గృహంలో ఉంటున్న విద్యార్థులు, ప్రభుత్వ వసతి గృహ విద్యార్థులకు ఇటీవల డైట్, కాస్మోటిక్స్ చార్జీలను పెంచినందులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంత్రి పొన్నం ప్రభాకర్ ఎమ్మెల్సీ బల్మూర్ వెంకట్ ల చిత్రపటానికి ఎన్ ఎస్ యూ ఐ ఆధ్వర్యంలో పాలాభిషేకం చేసి, స్వీట్లు పంపిణీ చేశారు ఈ సందర్భంగా జమ్మికుంట పట్టణ మాజీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కసుబోజుల వెంకన్న, కరీంనగర్ జిల్లా ఎన్ ఎస్ యూ ఐ ఉపాధ్యక్షులు ఇమ్రాన్ మాట్లాడుతూ తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక విద్యార్థులకు ఎంతో మేలు జరుగుతుందని గత ప్రభుత్వం విద్యార్థులపై చూపిన నిర్లక్ష్యాన్ని గుర్తు చేస్తూ మండిపడ్డారు బి ఆర్ఎస్ అహంకార పాలనకు వ్యతిరేకంగా ఆనాడు విద్యార్థులు, నిరుద్యోగులు ఉద్యమాలను చేశారని ఆ రోజు చేసిన ఫలితమే ఈరోజు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం లోకి వచ్చాక మహిళలకు, రైతులకు, విద్యార్థులకు, నిరుద్యోగులకు అందరికి న్యాయం జరుగుతుందని అన్నారు... ఇందుకు గాను డైట్, కాస్మోటిక్స్ చార్జీలను పెంచినందున సీఎం రేవంత్ రెడ్డి కి, మంత్రి పొన్నం ప్రభాకర్ కి, ఎం మ్మెల్సీ బల్మూర్ వెంకట్ కి ఈసందర్భంగా ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎండీ .సలీం, ఎగ్గని శ్రీనివాస్,చిన్నింటి నాగేంద్ర,పోతుల శ్రీనివాస్,చంద్రగిరి శ్రీనివాస్, చిలివేరు రాజమౌళి,గొట్టే ప్రభుదాస్,చెంచల శ్రీనివాస్,సింగిరెడ్డి రంజిత్ రెడ్డి,బిసాడి వంశీ, గడ్డం రమేష్,గుల్లీ సమ్మయ్య, గుర్రపు ప్రవీణ్,ఉప్పుల సాంబశిరెడ్డి,ఎండీ అలీమ్ ,లోకిని అంజి,పనికెల శ్రీకాంత్,కొండ రాజు,జీయాఉల్అలీ,%లూ%.శ్రీను, రాకేష్ తదితరులు కాంగ్రెస్ పార్టీ, యూత్ కాంగ్రెస్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# సర్వేను ప్రజలంతా విజయవంతం చేయాలి

## - కులగణన దేశంలోనే చారిత్రాత్మకం

## - కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఇంగిలే రామారావు

**సూర్య ఇల్లందకుంట**



కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ ఆదేశాల మేరకు ఈనెల 6 నుంచి తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా కులగణన ప్రారంభం కానుందని, ఈ సర్వే దేశంలోనే చారిత్రాత్మకంగా నిలుస్తుందని రామారావు అన్నారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ ప్రతి కాంగ్రెస్ కార్యకర్త, నాయకులు ఈ సర్వేను విజయవంతం చేసేందుకు కృషి చేయాలని సూచించారు. ప్రజల జీవితాల్లో మరింత వెలుగులు నింపేందుకే ఈ సర్వేను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్నదని తెలిపారు. సర్వేకు ప్రజలంతా సహకరించాలని, ప్రతి ఒక్కరి వివరాలు నమోదు చేసుకోవాలని కోరారు. సమాజంలోని సంపదను అన్ని వర్గాలకు సమానంగా పంచాలన్నదే రాహుల్ గాంధీ సిద్ధాంతమని, అందుకోసమే కాంగ్రెస్ ప్రభుత్వం కులగణన చేపడుతున్నదని చెప్పారు. తెలంగాణలో నిర్వహిస్తున్న కుల గణన దేశంలోనే రోల్ మోడల్ గా నిలవబోతున్నదని అన్నారు. పెండింగ్ లో ఉన్న దశాబ్దాల ప్రజల కలను కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేరుస్తున్నదని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం సంవత్సరాలుగా జన గణన చేపట్టకుండా నిర్లక్ష్యం చేస్తున్నదని మండిపడ్డారు. తెలంగాణ ప్రభుత్వం కులగణన నిర్వహిస్తుండడంతో కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి పెరుగుతుందని తెలిపారు. తప్పకుండా కేంద్ర ప్రభుత్వం దిగివచ్చి దేశవ్యాప్తంగా కులగణన చేపట్టే పరిస్థితి వస్తుందని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క ఈ కార్యక్రమాన్ని అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపడుతున్నారని పేర్కొన్నారు. సర్వే తో సమాజంలో ఉన్న అన్ని వర్గాలకు సమన్యాయం, సమాన హక్కులు లభిస్తాయని, ఏ ఒక్కరికీ నష్టం కలుగకుండా చూడడమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని తెలిపారు. ఇల్లందకుంట మండలంలోని అన్ని గ్రామాల కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు, ప్రజా ప్రతినిధులు ఈ సర్వేలో భాగస్వాములు కావాలని సూచించారు. ప్రభుత్వ లక్ష్యాన్ని నెరవేర్చేందుకు కృషి చేయాలన్నారు. ప్రజలు ఎలాంటి ఇబ్బందులు పడకుండా సహాయ సహకారాలు అందించాలని కోరారు.

# రెండవ విడత దళిత బంధు కోసం మంత్రికి వినతి

**సూర్య జమ్మికుంట**



హుజురాబాద్ నియోజకవర్గం లో రెండో విడుత దళిత బంధు రాని 5600 కుటుంబాల పక్షాన తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం నియోజకవర్గ ఇన్చార్జ్ రాచపల్లి సాగర్ ఆధ్వర్యంలో మంత్రి శ్రీధర్ బాబుకు వినతి పత్రం అందించారు. హైదరాబాదులో ఐటీ శాఖ మంత్రి దుదిల్ల శ్రీధర్ బాబు ను రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య సలహాదారు వేం నరేందర్ రెడ్డి ని తెలంగాణ రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నాగగిరి ప్రీతం ను కలిసి వినతిపత్రం అందించారు తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘ నాయకులు మాట్లాడుతూ హుజురాబాద్ నియోజకవర్గంలో గత బి.ఆర్.ఎస్. ప్రభుత్వం దళితబంధు ప్రాజెక్టుగా ఎంపిక చేసి . అందులో బాగంగా మొత్తం నియోజవర్గంలో దళితుల అకౌంట్లో 10 లక్షల చొప్పున జమ చేశారని తెలిపారు మొదటి విడుతగా షాపులు పెట్టుకున్నవారికి రూ.5,00,000/- మంజూరు చేయడం జరిగినది. మిగిత రెండోవిడుతగా 5,600 కుటుంబాలలో రూ.4,90,0 00/-లు వుండగా గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేయడం వల్ల రెండో విడుత నిలిపి వేశారని తెలిపారు. ఇపుడు వున్న కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం హుజురాబాద్ నియోజవర్గంలో రెండో విడుత రాని 5600 కుటుంబాలకు ఈ నిధులు మంజూరు చేసి దళితుల ప్రక్షన కాంగ్రెస్ ప్రభుత్వం వుందని మరోసారి తెలియజేయవలసిందిగా విజ్ఞప్తి చేశారు. ఈ విషయంపై స్పందించిన మంత్రితో పాటు ఇతర నాయకులు సమాచారం అందించి సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు పుల్యాల నరేష్ జిల్లా కార్యదర్శి సలిగంటి సతీష్ మండల నాయకులు బండారి ప్రశాంత్ రాచపల్లి అశ్విన్ రాసపల్లి గణేష్ సిరికొండ రమేష్ రాచపల్లి సాయి తదితరులు పాల్గొన్నారు

# చొప్పదండి బాలికల హై స్కూల్ ను సందర్శించిన డిఇఓ

**సూర్య, చొప్పదండి**




జిల్లా విద్యాశాఖ అధికారి సిహెచ్ వి జనార్దన్ రావు మంగళవారం చొప్పదండి బాలికల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులతో పలు విషయాలపై చర్చించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు జంగం శ్రీనివాస్ పాఠశాలకు సంబంధించిన విషయాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ఉపాధ్యాయులకు ఇంగ్లీష్ భాష విషయపరంగా నిర్వహిస్తున్న కార్యక్రమం గురించి పలు ప్రశ్నలను అడిగారు. విద్యార్థులు చెప్పిన జవాబులకు అలాగే ఇంగ్లీష్పై విద్యార్థులకు ఉన్న పట్టును పరీక్షించారు. ఈ సందర్భంగా తొమ్మిదో తరగతి విద్యార్థిని సింధు ఇంగ్లీష్ లో చెప్పిన సమాధానాలు పఠించిన విధానానికి సంతృప్తి చెందిన డీఈఓ, ఆమెను అభినందించి తన జేబులోంచి వంద రూపాయలు తీసి ఆమెకు పురస్కారంగా అందించారు. అనంతరం ఉపాధ్యాయ బృందంతో సమావేశం ఏర్పాటు చేసి పలు విషయాలపై చర్చించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఆర్.మహేష్, శ్రీనివాస్ , బల్మూరి పల్లవి, తిరుపతి, ముకుంద రెడ్డి, పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీ కార్మికుల కలెక్టరేట్ దీక్షను జయప్రదం చేయండి

## - సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి కొప్పుల శంకర్

**సూర్య, ఇల్లందకుంట**



తెలంగాణ గ్రామ పంచాయితీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా గ్రామపంచాయతీ కార్మికుల పెండింగ్ జీతాలు చెల్లించాలని, జీవో నెంబర్ 51 సవరించి మల్టీపర్పస్ విధానం రద్దు చేయాలని, పంచాయతీ ఉద్యోగ కార్మికులందరినీ పర్మనెంట్ చేయాలని, కరోబార్ బిల్ కలెక్టర్లకు ప్రత్యేక స్టేటస్ కల్పించాలని, సహాయ కార్యదర్శులుగా నియమించాలని అర్హులైన కార్మికులందరినీ, విధి నిర్వహణలో చనిపోయిన కార్మికులకు 10 లక్షలు ప్రకటించాలని, అలాగే పిఎఫ్ ఈఎస్ఐ సదుపాయం కల్పించాలని తదితర డిమాండ్ల పరిష్కారం కోసం, ఈనెల 6 బుధవారం నాడు జరిగే కలెక్టరేట్ వద్ద దీక్ష కార్యక్రమానికీ జిల్లావ్యాప్తంగా అన్ని గ్రామ పంచాయతీల నుండి కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. పారిశుద్ధ్య కార్మికుల పట్ల ప్రభుత్వాలు నిర్లక్ష్యం వహిస్తున్నాయని, ఇచ్చే అరకొర జీతాలు రెండు నెలలకు మూడు నెలలకు ఇస్తే వారు వారి కుటుంబాలను ఎలా పోషించుకుంటారని ప్రశ్నించారు? కార్మికులందరిని వెంటనే పర్మినెంట్ చేయాలని ఆలోపు జీవో నెంబర్ 60 ప్రకారం వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఇల్లందకుంట మండల జీపీ యూనియన్ అధ్యక్షులు కొత్తూరు మల్లయ్య, రామంచ రాజేందర్, అనిల్, నరసయ్య, మొగిలి, సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.


నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
జగిత్యాల
బుధవారం 6 నవంబర్ 2024


## పెండింగ్ బిల్లుల మంజూరుకై జగిత్యాల జిల్లా తపస్ ధర్మాగ్రహ దీక్ష

**సూర్య జగిత్యాల**

రాష్ట్రంలో ఉపాధ్యాయులకు సంబంధించిన పెండింగ్ బిల్లులు మంజూరు చేయాలని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పొడగల దేవయ్య, బోయినపల్లి ప్రసాద్ రావులు డిమాండ్ చేశారు. తపస్ రాష్ట్ర శాఖ ఇచ్చిన పిలుపుమేరకు మంగళవారం జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఆర్డీవో కార్యాలయం ముందు ధర్మదీక్ష చేపట్టి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో మెమోరాండం సమర్పించారు. ఈ సందర్భంగా తపస్ నాయకులు మాట్లాడుతూ ఏళ్ల తరబడి పెండింగ్లో ఉన్న 4 డిఏ లను వెంటనే విడుదల చేయాలని ఉద్యోగులు తమ అవసరాలకు దాచుకున్న జిపిఎఫ్ సంపాదిత సెలవుల మొత్తాలు మెడికల్



రియంబర్స్మెంట్ తదితర బిల్లులు ఏళ్ల తరబడి పెండింగ్లో ఉన్నాయి అన్నారు. వెంటనే మంజూరు చేయాలని కోరారు. రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు అయిల్నేని నరేంద్ర రావు మాట్లాడుతూ ఉపాధ్యాయుల న్యాయమైన డిమాండ్ల సాధనకు నేడు జగిత్యాల జిల్లా కేంద్రాల్లో ధర్నా గ్రహ దీక్ష చేస్తున్నామని ప్రభుత్వం స్పందించి వెంటనే బిల్లులు మంజూరు చేయాలన్నారు. రాష్ట్ర ఉపాధ్యక్షుడు వోద్నాల రాజశేఖర్ మాట్లాడుతూ ఉపాధ్యాయులకు న్యాయంగా రావలసిన పి ఆర్ సి ని వెంటనే మంజూరు చేయాలన్నారు. రాష్ట్ర కార్యదర్శి వీరమల్ల వెంకటరమణ రావు మాట్లాడుతూ న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని కోరారు. రాష్ట్ర నాయకులు రోట్టే శ్రీనివాస్, ఎలిగేటి రాజేంద్రప్రసాద్, గుడిసె పూర్ణచందర్ తదితరులు ప్రసంగించగా జిల్లా మండల నాయకులు మహేశ్వర శర్మ,మ గుర్రాల ప్రేమ్ కుమార్, అందే శివప్రసాద్, కాసెట్టి రమేష్,జివి రామక్రిష్ణ భోగ మల్లేశం తీగల శ్రీనివాస్ రఘునందన్ మహిళా నాయకురాలు శ్రీలత భాగ్యలక్ష్మి రమాదేవి మండలాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు జిల్లా నాయకులు పాల్గొన్నారు.

## దళారులను నమ్మి మోసపోవద్దు

**- ఎమ్మెల్యే: డాక్టర్ కల్వకుంట్ల సంజయ్**

**సూర్య మల్లాపూర్**



రైతులు దళారులను నమ్మి మోస పోవద్దని ఐకెపి కొనుగోలు కేంద్రాల్లో వరి ధాన్యాన్ని విక్రయించాలని కోరుట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ అన్నారు. మండలంలోని ముత్యంపేట్, చిట్టాపూర్, సాతారం గ్రామాల్లో ఏర్పాటు చేసిన ఐకెపి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని రైతులు దళారులను నమ్మి తక్కువ ధరకే ధాన్యాన్ని విక్రయించవద్దని సూచించారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలకు రైతులు నేరుగా ధాన్యాన్ని విక్రయించాలని అన్నారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా తగిన ఏర్పాట్లు చేయాలని నిర్వాహకులను సూచించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ అంతడుపుల పుష్పలత నర్సయ్య, చిట్టాపూర్ పాక్స్ ఛైర్మన్ నేరెళ్ళ మోహన్ రెడ్డి, ఏపిఎం దేవరాజ్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఇట్టెడి నారాయణ, రైతులు పాల్గొన్నారు.

## టిఆర్ఎస్ హయాంలో ఆత్మహత్య చేసుకున్న సర్పంచ్ కుటుంబ దుస్థితికి మీరే కారణం

**- ఎమ్మెల్యే సంజయ్ని నిలదీసిన జువ్వాడి**

**సూర్య-కోరుట్ల**

కోరుట్ల నియోజకవర్గంలోని ఇబ్రహీంపట్నం మండలమ్ మూలరాంపూర్ సర్పంచ్ సుంచు సంతోష్ కుటుంబ దీన పరిస్థితికి కల్వకుంట్ల కుటుంబమే కారణమని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు జువ్వాడి కృష్ణారావు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో మూలరాంపూర్ గ్రామానికి చెందిన అప్పటి సర్పంచ్ సుంచు సంతోష్ అప్పుల బాధతో ఆత్మహత్య చేసుకున్నాడని అప్పులు చేసి మరీ గ్రామాభివృద్ధి చేసి అప్పటి ప్రభుత్వం బిల్లులు చెల్లించకపోవడంతో ఆత్మహత్య చేసుకున్న విషయం యావత్ ప్రజలందరికీ తెలుసునని అన్నారు. ప్రొసీడింగ్లు మాత్రమే ఇచ్చి బిల్లులు ఇప్పించకుండా చేతులు



దులుపుకున్న అప్పటి కోరుట్ల ఎమ్మెల్యే మీ తండ్రి కల్వకుంట్ల విద్యా సాగర్ రావు అప్పటి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కారణం కాదా అని ప్రశ్నించారు. మీరు చెల్లించని పెండింగ్ బిల్లులు ఇప్పుడు చెల్లించాలంటూ మాజీ సర్పంచ్లతో కలిసి పోలీస్ స్టేషన్ల ముందు ధర్నాలు చేయడం స్థానిక ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ అవివేకానికి నిదర్శనమని ప్రజలు అంత గమనిస్తున్నారని తగిన సమయంలో కర్ర కాల్చి వాత పెడతారని జువ్వాడి కృష్ణారావు అన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చాక ఏ సర్పంచ్ల బిల్లులు పెండింగ్లో ఉన్నాయో ఒకసారి చెప్పే ధైర్యం ఉందా సంజయ్ నీకు అని సూటిగా ప్రశ్నించారు. త్వరలోనే మాజీ సర్పంచ్ల పెండింగ్ బిల్లులు చెల్లిస్తామని రాష్ట్ర ప్రభుత్వం హామీ ఇచ్చిన విషయం ఈ సందర్భంగా జువ్వాడి కృష్ణారావు గుర్తు చేశారు.

## పట్టభద్రుల ఎం ఎల్ సి ఎన్నికలలో పార్టీ ఆదేశిస్తే పోటీకి సిద్ధం

**సూర్య-కోరుట్ల**



త్వరలో జరగబోయే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో భారతీయ జనతా పార్టీ ఆదేశిస్తే కరీంనగర్, నిజామా బాద్, ఆదిలాబాద్, మెదక్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా భారతీయ జనతా పార్టీ రాష్ట్ర ఓబిసి సెల్ ఉపాధ్యక్షుడు రుద్ర శ్రీనివాస్ పోటీకి సిద్ధంగా ఉన్నానని అన్నారు. ఈ సందర్భంగా రుద్ర శ్రీనివాస్ బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్రమంత్రి కిషన్ రెడ్డిని కలిసి వినతి పత్రాన్ని సమర్పించారు. అలాగే నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ ను కూడా కలిసి తనకు అవకాశం ఇవ్వాలని ఎంపీలకి కోరినట్లు రుద్ర శ్రీనివాస్ తెలిపారు.

## నిరుద్యోగులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలకై కృషి చేస్తా

**- పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి రాపాల రాజు**

**సూర్య ధర్మపురి**



పట్టభద్రుల ఎమ్మెల్సీగా తనను గెలిపిస్తే నిరుద్యోగుల ఉద్యోగ ఉపాధి అవకాశాలకై కృషి చేస్తానని కరీంనగర్, ఆదిలాబాద్, నిజామాబాద్, మెదక్ జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి రాపాల రాజు ఒక ప్రకటనలో పేర్కొ న్నారు. ఎమ్మెల్సీగా పోటీ చేస్తున్న రాజు ఉస్మానియా యూనివర్సిటీలో డాక్టరేట్ పట్టా పొందిన విద్యావేత్త. మధ్యతరగతి కుటుంబానికి చెందిన రాజు సూర్య కాలేజ్ ఆఫ్ ఎడ్యుకేషన్ జగిత్యాలలో ప్రిన్సిపాల్గా విధులు నిర్వహిస్తున్నారు. రాబోయే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో పట్టభద్రులు తనను ఆదరించి గెలిపించాలని కోరారు.

## సర్వే పేరిట ఒంటి పూట బడులు సరి కాదు

**- ఎస్ టి యు జిల్లా అధ్యక్షులు మచ్చ శంకర్**

**సూర్య గొల్లపల్లి**



కుల గణన సర్వే పేరిట 13 రోజులు ఒంటిపూట బడులు నడపడం వల్ల ప్రభుత్వ పాఠశాలలపై నమ్మకం సన్నగిల్లె ప్రమాదం ఉందని ఎస్టియు జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మచ్చ శంకర్, బైరం హరికిరణ్ పేర్కొన్నారు. గొల్లపల్లి మండలంలో స్టేట్ టీచర్స్ యూనియన్ సభ్యత్వ నమోదు కార్య క్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా వివిధ పాఠశాలలో జరిగిన సమా వేశాల్లో వారు మాట్లాడుతూ కులగణన సర్వేలో కేవలం ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొనడం వల్ల ఒంటిపూట నడపాలనే నిబంధనతో తల్లిదండ్రులకు ప్రభుత్వ పాఠశాల పట్ల వ్యతిరేకత వచ్చే అవకాశం ఉందన్నారు. ప్రాథమిక పాఠశాలలను పూర్తిగా మూసి వేయకుండా సగం మంది ఉపాధ్యాయులు ఉదయం, సగం మంది మధ్యాహ్నం సర్వే నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని, ప్రజా ప్రభుత్వంలో ఉద్యోగులను సైతం ప్రజలుగా భావించి వారికి న్యాయంగా రావాల్సిన పెండింగ్ డిఏలు, మెడికల్, జి పి ఎఫ్ బిల్లులు వెంటనే మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. స్థానికత ప్రామాణికంగా 317 జీవో బాధితులను భేషరతుగా వారి సొంత జిల్లా లకు పంపాలని కోరారు. అప్ గ్రేడ్ కంటే ముందు ఖాళీగా ఉన్న 900 స్కూల్ అసిస్టెంట్ తెలుగు, హిందీ పోస్టులను పండితులకు, ఎస్జీటీలకు ఉమ్మడి సీనియార్టీ ప్రాతిపదికన పదోన్నతుల ద్వారా భర్తీ చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మండల శాఖ అధ్యక్షులు బండి శ్రీనివాస్, గుండెల నరేష్ ఉన్నారు.

## సెల్ పాయింట్లో చోరీ

**సూర్య జగిత్యాల టౌన్**



జగిత్యాల పట్టణ కేంద్రంలోని గాయత్రి మొబైల్స్లో సోమవారం అర్ధరాత్రి దొంగలు వెంటిలేషన్ నుండి చొరబడి నాలుగు కొత్త మొబైల్స్, 10 పాత మొబైల్స్, రూ15000 నగలు దోచు కున్నారు. పాత బస్టాండ్ సమీపంలో ఉన్న మొబైల్ పాయింట్ ఎంచుకున్న దొంగలు వెంటిలేషన్ ద్వారా మొబైల్ షాప్ లోకి వచ్చే దాదాపు రెండు లక్షల విలువగల ఫోన్లను, నగదును దొంగిలించారు. ఉదయం షాప్ యజమాని వచ్చి చూడగా షాప్లో ఉన్న మొబైల్స్ కనిపించకపోవడం ఇతర సామాగ్రి చిందరవందరగా పడి ఉండం వెంటిలేషన్ పగలడంతో వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వగా పోలీసులు, క్లూస్ టీం సంఘటన స్థలానికి వచ్చి విచారణ చేపట్టారు.

## క్షయ నివారణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి

**- జిల్లా ఉపవైద్యాధికారి డాక్టర్ ఎన్ శ్రీనివాస్**

**సూర్య జగిత్యాల**



క్షయ నివారణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని జిల్లా ఉపవైద్యాధికారి డాక్టర్ ఎన్ శ్రీనివాస్ అన్నారు. జగిత్యాల ఐడిఓసి భవనంలో క్షయ విజేతలకు టీబీ అలర్ట్ ఇండియా, ఇంపాక్ట్ ఇండియా ప్రాజెక్టు ఆధ్వర్యంలో ఒక్క రోజు శిక్షణ కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా క్షయ వ్యాధి లక్షణాలు, నివారణ, గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలపై వివరించారు. గతంలో క్షయ వ్యాధికి గురై సంపూర్ణంగా చికిత్స వాడి కోలుకున్న టీబీ ఛాంపియన్స్(క్షయ విజేత)లు గ్రామాల్లో అవగాహన కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మాత శిశు సంరక్షణ అధికారి డాక్టర్ జైపాల్ రెడ్డి, జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ ఆకుల శ్రీనివాస్, డిపిఒ రవీందర్, డిపి పిఎం కట్ట హరీష్, వైద్యాధికారులు నరేష్, పరమేశ్వరి, టీబీ అలర్ట్ ఇండియా రాష్ట్ర ఇంచార్జ్ పురుషోత్తం, జిల్లా బాధ్యులు అనిల్, ప్రభాకర్, ఎస్టిఎస్లు శ్రీనివాస్, ఆంజనేయులు, ఇమ్రాన్ ,మహేష్ తదితరులున్నారు.

## ఎంబీబీఎస్ సీటు సాధించిన అక్షితకుఘన సన్మానం

**సూర్య-కోరుట్ల**



కోరుట్ల పట్టణంలోని అర్బన్ కాలనీలో నివాసం ఉంటున్న నిరుపేద కుటుంబానికి చెందిన తుమ్మ రాజేశం-శ్రీదేవిలా కూతురైనటువంటి తుమ్మ అక్షిత తల్లిదండ్రుల ప్రోత్సాహంతో కష్టపడి చదివి జగిత్యాల జిల్లా కేంద్రంలోని మెడికల్ కాలేజీలో ఎంబీబీఎస్ సీటు సాధించడంతో మంగళవారం కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ వారి ఇంటికి వెళ్లి అక్షితను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఎమ్మెల్యే వెంట మాజీ ఎంపీపీ తోట నారాయణ తో పాటు టిఆర్ఎస్ నాయకులు ఉన్నారు.

## మద్యం మత్తులో డ్రైనేజీలో పడి వ్యక్తి మృతి

**సూర్య జగిత్యాల**

జగిత్యాల పట్టణ కేంద్రంలోని కొత్త బస్టాండ్ ఔట్ గేట్ హోటల్లో పనిచేసే వర్కర్ సాగర్ అనే వ్యక్తి సోమవారం రాత్రి మద్యం మత్తులో హోటల్ ముందున్న డ్రైనేజీలో పడి మృతి చెందాడు. మద్యం మత్తులో ఊగుతూ రాత్రి డ్రైనేజీ లో పడే దృశ్యాలు సీసీ కెమెరాలో రికార్డ్ అయ్యాయి. ఉదయం హోటల్ యజమాని వచ్చి చూడగా సాగర్ డ్రైనేజీలో పడి ఉండడంతో అంబులెన్స్కు ఫోన్ చేసి చూడగా సాగర్ మరణించినట్లు తెలిపింది.

## ఉత్సాహంగా సాగిన స్వాగతోత్సవ వేడుకలు

**సూర్య జగిత్యాల**

జగిత్యాల పట్టణంలోని రామకృష్ణ డిగ్రీ అండ్ పీజీ కళాశాల బీకాం, బి.బి.ఏ విభాగం వారు జెనెసిస్ 2024 పేరిట వాసవి గార్డెన్ లో మంగళవారం నిర్వహించిన స్వాగత వేడుకలకు కళాశాల చైర్మన్ యాద రామకృష్ణ ముఖ్య అతిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రపంచంలో కామర్స్ విద్యార్థులకు అపారమైన అవకాశాలు ఉన్నాయని, అభ్యసించిన విద్యకు సృజనాత్మక జోడిస్తే ఏ రంగంలోనైనా ఉన్నత స్థానాలకు చేరుకోవచ్చు అని పేర్కొన్నారు. కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ పల్లెర్ల నరేష్, ప్రిన్సిపాల్ కొక్కుల రాజేందర్,పీజీ కళాశాల ప్రిన్సిపాల్ వెంకట రమేష్, కళాశాల ప్లేస్మెంట్ ఆఫీసర్ మల్లేశం, కామర్స్ అధ్యాపకులు జే రాకేష్ ఎండి అఫ్సర్, చంద్రశేఖర్, అక్బర్, అధ్యాపక బృందం సిబ్బంది పాల్గొన్నారు.





# సింగరేణి మనుగడ, కార్మికుల హక్కుల సాధన కోసం నిరంతరం పోరాటం

**- రాజకీయ జోక్యంతో అధికారులు పనిచేస్తే సంస్థ మనుగడకు ప్రమాదం**
**- రాష్ట్ర ప్రభుత్వం బకాయి ఉన్న రూ.34 వేల కోట్లను వెంటనే చెల్లించాలి**
**- గుర్తింపు కార్మిక సంఘం ఏఐటియుసి అధ్యక్షులు 'వాసిరెడ్డి'**

**సూర్య-గోదావరిఖని**

సింగరేణి కాలరీస్‌ను ప్రైవేటీకరణ నుండి రక్షించుకుంటూ, సంస్థ మనుగడ కార్మికులు హక్కుల సాధన, సదుపాయాల కల్పన కోసం నిరంతరం ఏఐటీయుసీ పోరాడుతుందని ఆ యూనియన్ అనుబంధ సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య తెలిపారు. సంస్థలో పనిచేస్తున్న ఉద్యోగులు, అధికారులు, అన్ని యూనియన్‌లు కలిసి కట్టుగా ఉంటూ ముందుకు వెళ్లాలని, భవిష్యత్తు తరాలకు ఉపయోగపడే విధంగా సింగరేణి సంస్థను తీర్చి దిద్దాలని పిలుపునిచ్చారు. ఈ మేరకు మంగళవారం ఇక్కడి జిడికె ఓసిపి-5 బొగ్గు గని ఆవరణలో జరిగిన గేట్ మీటింగ్ లో ఆయన పాల్గొని మాట్లాడుతూ సింగరేణికి రాష్ట్ర ప్రభుత్వం బకాయి ఉన్న రూ.34 వేల కోట్ల ను చెల్లించాలని, లేకపోతే సంస్థ మనుగడ కొనసాగడం కష్టమవుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. కొత్త బొగ్గు గనులు రావాలంటే సంస్థకు బడ్జెట్ అవసరమని బకాయి ఉన్న సొమ్మును వెంటనే రాష్ట్ర ప్రభుత్వం చెల్లించాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రస్తుతం బకాయిలు ఇచ్చే పరిస్థితి లేదని ఇటీవల గుర్తింపు కార్మిక సంఘం హెూదాలో తాము ప్రభుత్వ పెద్దలను కలిసినప్పుడు చెప్పడం జరిగిందని అన్నారు. సింగరేణిలో ప్రస్తుతం ఉన్న గనులు ఇంకో పది, పదిహేను సంవత్సరాలు కొనసాగుతాయని, భవిష్యత్తులో సంస్థ మనుగడ కొనసాగాలంటే, కొత్త బొగ్గు గనులు రావాల్సిన అవసరం ఉందని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం బకాయిలు చెల్లించాల్సిన అవసరం ఉందని, కొత్త గనుల ఏర్పాటుతో పాటు సంస్థకు అవసరమైన యంత్రాలను, ఇతర పని ముట్లు, సేఫ్టీ పరికరాల కొనుగోలుకు అవ



సరం అవుతాయని అన్నారు. కేంద్ర ప్రభుత్వం సింగరేణి యాజమాన్యం గుర్తించిన గనులను వేలం ద్వారా ప్రైవేటు కు ఇవ్వకుండా సింగరేణికి ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం అనుమతి ఇస్తే తాడిచర్ల-2, భూపాల పల్లి లో కేటికే ఓసి, కొత్తగూడెం లోని వికే మైన్, శ్రావణ్ పల్లి మైన్, కోయగూడేం ఓసి, సత్తుపల్లి ఓసి లు ప్రారంభం చేసుకుంటే పాత గనులు మూతపడ్డ వీటి వల్ల కార్మికులకు భవిష్యత్తు ఉంటుందని చెప్పుకొచ్చారు. అదేవిధంగా సింగరేణిలో రాజకీయ జోక్యం తో విపరీతంగా పెరిగిపోవడంతో అధికారులు విచ్చలవిడిగా సంస్థ సొమ్మును అభివృద్ధి పేరుతో కార్మికులకు చెందకుండా రాష్ట్ర ప్రభుత్వ పథకాలకు ఖర్చు చేయడం సరైంది కాదని అన్నారు. సంస్థ సొమ్మును కార్మికుల సంక్షేమం కోసం మాత్రమే ఖర్చు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. సంస్థ లో గుర్తింపు సంఘం ఏఐటీయుసితో సంబంధం లేకుండా ఎమ్మెల్యే, ఎం.పి, మంత్రులు, సర్పంచ్, కార్పోరేటర్ల సిఫారస్సుల పేరుతో యాజమాన్యం సీనియారిటీ ని పరిగణనలోకి తీసుకోకుండా క్వార్టర్స్ కేటాయింపు, ట్రాన్ఫర్ లు చేయడం సరైంది కాదని అన్నారు. ప్రజా ప్రతినిధులు సామాన్య, నిరుపేద ప్రజల అభివృద్ధి, సంక్షేమం కోసం పనిచేయాలని సింగరేణిలో కార్మికుల సమస్యలను పరిష్కరించేందుకు గుర్తింపు సంఘం ఏఐటీయుసి ఉందని సీతారామయ్య గుర్తు చేశారు. అధికారుల సంఘం నిజాయితీగా పని చేస్తున్న ఒక డైరెక్టర్ ను నెల రోజుల నుంచి ఒక రాజకీయ నాయకుడు తన పని వినడం లేదని యాజమాన్యం పక్కకు పెడితే ఎందుకు యాజమాన్యాన్ని నిలదీయడం లేదని ప్రశ్నించారు. అధికారులు సింగరేణి అభివృద్ధి కోసం మనుగడ కొనసాగడం స్వార్థం వీడి నీతి, నిజాయితీగాగా పని చేయాలని, రాజకీయ జోక్యాన్ని అరికట్టేందుకు కృషి చేయాలని, రాజకీయ జోక్యంతో అధికారులు పని చేస్తే సంస్థ అభివృద్ధి కుంటుపడుతుందని ఆయన అన్నారు. అదేవిధంగా ఇటీవల దీపావళి బోనస్ సందర్భంగా ఏఐటియుసి చేసిన సభ్యత్వం రికవరీ గురించి కొన్ని సంఘాలు గగ్గోలు పెడుతూ కార్మికుల ను రెచ్చగొట్టే విధంగా మాట్లాడుతున్నారని, వాటిని కార్మికులు పట్టించుకోవద్దని సూచించారు. అదేవిధంగా కార్మికుల సమస్యలను పరిష్కరించేందుకు యాజమాన్యం ఈ నెలలో స్ట్రక్చర్ సమావేశం ఏర్పాటు చేసే అవకాశం ఉందని అందులో కార్మికుల సమస్యలను యాజమాన్యం దృష్టికి తీసుకువెళ్లి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఇంకా ఈ సమావేశంలో ఏఐటియుసి నాయకులు ఎల్లా, స్వామి, బ్రాంచ్ కార్యదర్శి ఆరెల్లి పోషం, జీగురు రవిందర్, ప్రభుదాస్, మాదన మహేష్, సంకె అశోక్, రంగు శ్రీనివాస్, ఎం.చక్రపాణి, గండి ప్రసాద్, చంద తిరుపతి, ఎడవెల్లి రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలు యూనియన్లకు చెందిన కార్మికులు ఏఐటీయూసీలో చేరగా వారికి సీతారామయ్య కండువాలు కప్పి యూనియన్ లోకి ఆహ్వానించారు.

## 1530 కిలోమీటర్ల అయ్యప్ప స్వాముల మహా పాదయాత్ర

**- 48 రోజుల ప్రణాళిక - 102 మంది అయ్యప్ప భక్తులతో**

**సూర్య, సెంటినరీ కాలనీ**



అయ్యప్ప భక్తుల సుదీర్ఘ మహా పాదయాత్ర జరుగుతుంది. భక్తులందరూ ఏకతాటిపైకి వచ్చి కేరళలోని శబరిమలైలో కొలువైన అయ్యప్ప స్వామి సన్నిధికి వెళ్లి మొక్కు తీర్చుకోవాలని నిర్ణయించుకున్నారు. ఫ్లైట్ లలో,ట్రైన్లలో, బస్సులలో, కార్లలలో వెళ్లకుండా ఈసారి పాదయాత్ర ద్వారా వెళ్లాలని సాహస నిర్ణయం తీసుకున్నారు. మంథనిలో అక్టోబర్ 14వ తేదీన కరీంనగర్ కు చెందిన గురుస్వామి గడప నాగరాజు (24 వ పాదయాత్ర) ఆధ్వర్యంలో రామగిరి మండలం రత్నాపూర్ మాజీ ఎంపీటీసీ ధర్మల రాజ సంపత్, డిప్యూటీ తహసీల్దార్ సూదటి. కోటేశ్వర్ రావు,ఎడ్ల రమేష్, తోట ప్రసాద్, జువ్వాడి శరత్, జువ్వాడి సాయికుమార్ లతో పాదయాత్ర ప్రారంభమైంది. కరీంనగర్, సిద్దిపేట, జగిత్యాల, హైదరాబాద్, ఇతర ప్రాంతాలకు చెందిన 102 మంది అయ్యప్ప స్వాములు ఈ పాదయాత్రలో చేరిపోయారు. మంథని, కరీంనగర్, హైదరాబాద్, అనంతపూర్, కర్ణాటక లోని బెంగళూరు మీదుగా తమిళనాడును దాటి కేరళ రాష్ట్రంలోని శబరిని చేరుకుంటారు. ప్రస్తుతం ఈ పాదయాత్ర అనంతపూర్ జిల్లాలోని పరిటాల సునీత నియోజకవర్గంలో సాగుతుంది. ప్రతి రోజు తెల్లవారుజామున రెండు గంటల ప్రాంతంలో పాదయాత్ర ప్రారంభమై 12 గంటల వరకు సుమారు 20 కిలోమీటర్లు పాదయాత్ర పూర్తిచేసుకుని ఆ ప్రాంతంలో ఉన్న దేవాలయం వద్ద బస చేసి అల్పాహారం తీసుకుంటారు. అనంతరం సాయంత్రం ఐదు తర్వాత బయలుదేరి మరో 15 కిలోమీటర్లు దూరం ప్రయాణించి రాత్రివేళ ఆ ప్రాంతాల్లో బస చేస్తారు. 102 మంది అయ్యప్ప స్వాములు, 48 రోజులు, 1530 కిలోమీటర్ల దూరం కాలినడకన ప్రత్యేక ప్రణాళికతో భక్తులు ముందుకు సాగుతున్నారు. ప్రతిరోజు 30-35 కిలోమీటర్ల దూరం అయ్యప్ప నామస్మరణ చేస్తూ మహా పాదయాత్ర కొనసాగుతుంది. వారంలో ఒక్కరోజు ఒక్క పూట విశ్రాంతి తీసుకుంటున్నారు. నవంబర్ 30న శబరిమలైలోనే అయ్యప్పను స్వాములు దర్శించుకుంటారు.

## ఘనంగా నాగుల చవితి వేడుకలు

**సూర్య, సెంటినరీ కాలనీ**



కమాన్ పూర్ మండలంలో నాగుల చవితి వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు.హిందూ మత విశ్వాసాల ప్రకారం ప్రతి ఏడాది కార్తీక మాసంలో పౌర్ణమికి ముందు వచ్చే చవితి తిథి రోజున నాగుల చవితి వేడుకలు జరుపుకోవడం ఆనవాయితీగా వస్తోంది. మహిళలు ఉదయం నుండే గుండారం,పేరపల్లి, రొంపి కుంట, నాగారం, జూలపల్లి, పెంచికలపేట్ తదితర గ్రామాల్లో నాగ చవితి వేడుకలు ఘనంగా నిర్వహించుకున్నారు. ఇందులో భాగంగా మండల కేంద్రంలోని శ్రీ ఆది వరాహ స్వామి ప్రాంగణంలో గల నాగదేవతకు, జూలపల్లి శ్రీ మల్లికార్జున స్వామి ఆలయం వద్ద గల నాగులమ్మ దేవతలకు మహిళలు ఉదయం నుండే భారీ ఎత్తున పూజలు నిర్వహించి పుట్టలో పాలు పోశారు. అలాగే ఆయా గ్రామాల్లో మహిళలు పుట్టల వద్ద పసుపు కుంకుమ వేసి, పుట్టలో పాలు పోసి తమ కుటుంబ సభ్యులను చల్లగా చూడాలని వేడుకున్నారు.

## రైతులకు త్వరగా డబ్బులు చెల్లింపు అయ్యేలా చూడాలి

**- పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష**

**సూర్య, సెంటినరీ కాలనీ**



రైతులకు త్వరగా డబ్బులు చెల్లింపు అయ్యేలా చూడాలని పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అన్నారు. మంగళవారం కమాన్‌పూర్ మండలంలోని పేరపల్లి గ్రామంలో వరి కొనుగోలు కేంద్రాన్ని ఆయన పరిశీలించారు. పెద్దపల్లి జిల్లాలో ధాన్యం కొనుగోలు ప్రక్రియ కట్టుదిట్టంగా నిర్వహించాలని అన్నారు. కొనుగోలు కేంద్రానికి వచ్చే రైతుల వివరాలను రిజిస్టర్ లో నమోదు చేయాలని, ప్రతి రోజు వడ్ల తేమ శాతం రికార్డు చేయాలని, ప్రమాణాల ప్రకారం 17 శాతం తేమ రాగానే వడ్లు కొనుగోలు చేయాలని అన్నారు. కొనుగోలు చేసిన వడ్ల వివరాలను వెంటనే ఓపి.ఎం.ఎస్ లో నమోదు చేస్తూ రైతులకు త్వరగా ధాన్యం డబ్బులు చెల్లింపులు జరిగేలా చూడాలని కలెక్టర్ సూచించారు. వాతావరణ పరిస్థితుల నేపథ్యంలో వర్షం వస్తే రైతులకు ధాన్యం నష్టపోకుండా వెంటనే టార్పాలిన్ కవర్లు అందజేయాలని కలెక్టర్ సూచించారు. అలాగే కమాన్ పూర్ ఏపిఎం శైలజా శాంతి సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## దేవునిపల్లి జాతరలో దుకాణాలకు 7న బహిరంగ వేలం

**సూర్య-పెద్దపల్లి రూరల్**

మండలంలోని దేవుని పల్లి గ్రామంలో జరిగే జాతర దుకాణాలకు 7న బహిరంగ వేలం నిర్వహిస్తున్నట్లు ఆలయ ఈవో శంకరయ్య ఒక ప్రకటనలో తెలిపారు. ఇందుకు కొబ్బరికాయలు అమ్ముకునేందుకు రూ.50000, లడ్డూ పులిహోర ప్రసాదములు అమ్ముకునేందుకు రూ.50000, ప్యాలాలు పుట్నాలు అమ్ముకునేందుకు రూ.10000 ఆలయం వద్ద 7న మధ్యాహ్నం 1 గంటలకు సీల్డ్ కవర్‌లో బహిరంగ వేలం నిర్వహిస్తామని ఆయన ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తికలవారు డిపాజిట్ మరియు షెడ్యూల్ ఫారం 100 రూపాయలు చెల్లించి వేలంపాటలో పాల్గొనగలరని సూచించారు.

## లేఔట్ క్రమబద్ధీకరణ ప్రక్రియ వేగవంతం చేయాలి

**- కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



జిల్లాలో పెండింగ్ లే ఔట్ క్రమబద్ధీకరణ దరఖాస్తులను వేగవంతంగా పూర్తి చేయాలని కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. మంగళవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ఎల్.ఆర్.ఎస్ దరఖాస్తుల పరిష్కారంపై అదనపు కలెక్టర్ అరుణ శ్రీ తో కలిసి సమీక్షించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పెద్దపల్లి జిల్లాలో ఎల్.ఆర్.ఎస్ దరఖాస్తుల ఎల్ 1 లాగిన్ ప్రక్రియ చివరి దశకు చేరుకుందని, పెండింగ్ ఉన్న దరఖాస్తులను వారం రోజుల లోగా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. రెండవ స్థాయి లాగిన్ ఎల్ 2లో ఉన్న దరఖాస్తులను నవంబర్ 15 నాటికి పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. స్క్రూటినీ పూర్తి చేసుకున్న ఎల్.ఆర్.ఎస్ దరఖాస్తులకు క్రమబద్ధీకరణ ఫీజు వివరాలను దరఖాస్తుదారులకు తెలియజేసి వారిని ఫాలో అప్ చేస్తూ వేగవంతంగా ప్రభుత్వానికి క్రమబద్ధీకరణ రుసుము చెల్లించేలా చూడాలని, రుసుము చెల్లించిన దరఖాస్తుదారులకు క్రమబద్ధీకరణ ప్రొసీడింగ్స్ లను పంపిణీ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో పెద్దపల్లి మున్సిపల్ కమిషనర్ వెంకటేష్, డి.ఎల్.పి. ఓ.లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సర్వేలో పాల్గొనే ఎన్యుమరేటర్లు, సూపర్ వైజర్లకు శిక్షణ

**సూర్య-గోదావరిఖని**




జిల్లాలో బుధవారం నుండి ప్రారంభం కాబోయే సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వే చేపట్టబోయే ఎన్యుమరేటర్లు, సూపర్ వైజర్లకు మంగళవారం ఇక్కడి ఎన్టీపీసీ మిలీనియం హాల్ లో శిక్షణా కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, రామగుండం నగర పాలక సంస్థ కమీషనర్ గా బాధ్యతలు నిర్వర్తిస్తున్న జె.అరుణ శ్రీ, రామగుండం మండల తహసీల్దార్ కుమార స్వామి, రామగుండం నగర పాలక సంస్థ అసిస్టెంట్ కమీషనర్ రాజలింగు, మండల విద్యాధికారి గడ్డం చంద్రయ్య, టౌన్ ప్లానింగ్ ఏసిపి శ్రీధర్ ప్రసాద్, టిపిఎస్ నవీన్ సూపరింటెండెంట్ ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు. డిప్యూటీ స్టాటిస్టికల్ ఆఫీసర్ లింగారెడ్డి ఏన్యూమరేటర్లకు, సూపర్వైజర్లకు శిక్షణ ఇచ్చారు. ఇంటింటికి వస్తున్న సిబ్బందికి పూర్తి వివరాలు అందించి సహకరించాలని ప్రజలను జిల్లా అదనపు కలెక్టర్ అరుణశ్రీ కోరారు. ఆధార్, ఆహార భద్రతా కార్డు, ధరణి తదితర వివరాలు అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు.

# మొదటి ప్రాధాన్యత ఓటును వేసి నన్ను గెలిపించాలి

## - ఎమ్మెల్సీ అభ్యర్థి యాదగిరి శేఖర్ రావు

**సూర్య, రామడుగు / కరీంనగర్ ప్రతినిధి**



మొదటి ప్రాధాన్యత ఓటును వేసి నన్ను గెలిపించాలని పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి యాదగిరి శేఖర్ రావు కోరారు.మంగళవారం రామడుగు మండల కేంద్రంలోని వెలిచాల, గోపాల్ రావు పేట పలు ప్రయివేట్ విద్య సంస్థలలో ప్రగతి హైస్కూల్, కిడ్స్ స్కూల్, సరస్వతి హైస్కూల్, విసర్స్ స్కూల్ ప్రభుత్వ స్కూల్ టీచర్స్, ప్రయివేట్ టీచర్స్‌తో ఓటు అవగాహన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రైవేటు విద్యాసంస్థల్లో పనిచేసే ఉపాధ్యాయులకు 10 లక్షల బీమా కోసం, 10 లక్షల ఆరోగ్య సంరక్షణ కోసం ఆ నిధులను ఖర్చు ఎందుకు చేయకూడదని ఆయన డిమాండ్ చేస్తా అని కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావడానికి ప్రైవేటు విద్యాసంస్థల ఉపాధ్యాయుల తరపున మాట్లాడే గళంగా ఉండడానికి తాను ముందుకు వచ్చానని అన్నారు. నిరుద్యోగులకు కూడా అనేక వాగ్దానాలు చేసిన ప్రభుత్వాలు వాటిని అమలు చేయడంలో మరిచిపోతున్నాయని పట్టభద్రుల ఎమ్మెల్సీగా తనను గెలిపిస్తే ప్రభుత్వం నుండి వాటిని వచ్చేలా ఒత్తిడి తీసుకొని వస్తానని అన్నారు. ఉపాధ్యాయుల సమస్యల పైన వారి ఎమ్మెల్సీ ఉండి పోరాటం చేస్తా ప్రైవేటు ఉద్యోగుల, నిరుద్యోగుల సమస్యలపై అవగాహన ఉన్న తనలాంటివారు పట్టభద్రుల ఎమ్మెల్సీగా గెలిపిస్తే ముందుండి పోరాటం చేస్తానని అన్నారు. తాను పోటీలో ఉన్నది ఉన్న ఆస్తులను కాపాడుకోవడానికి కాదని, నిజాయితీగా తన వాళ్లకు సేవ చేయడానికి ముందుకు వచ్చానని అన్నారు. 22 సంవత్సరాలుగా తెలంగాణ వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో ప్రైవేటు విద్యాసంస్థల సమస్యలపై పోరాటం చేశానని అన్నారు. ఇంతే కాకుండా ప్రైవేటు విద్యాసంస్థల్లో పనిచేసే ఉపాధ్యాయుల ఉద్యోగుల సమస్యల కోసం పోరాటం చేసిన విషయం అందరికీ విధితమే అని అన్నారు. తాను ఇండిపెండెంట్ గా పోటీలో ఉన్నట్లు తనకు అన్ని విద్యార్థి సంఘాల, రాజకీయ పార్టీల, ప్రజా సంఘాల, స్వచ్ఛంద సంస్థల మద్దతు ఉందని ఆయన అన్నారు. ప్రతి ఒక్కరూ ఓటు నమోదు చేసుకోవడమే కాకుండా తమకు తెలిసిన పట్టభద్రుడు కూడా ఓటర్లుగా నమోదు చేయించాలని అలాగే మీ సమస్యలపై పోరాటం చేసే మీ వెన్నంటి ఉండే ఆకాశం నాకు ఇవ్వాలి. ఈ కార్యక్రమంలో ఉపల శ్రీనివాస్, అన్నదానం రాధ కృష్ణ, ఆనంద రెడ్డి, ఢిల్లీ డిఫెన్స్ అకాడమీ కొత్త సతీష్ రెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు పచ్చునూరి సురేందర్, రాష్ట్ర ఉపాధ్యక్షులు లక్ష్మారెడ్డి, ట్రస్మా నాయకులు, ఇతరులు పాల్గొన్నారు.

## నేడు ప్రపంచ ట్రాక్టర్ యజమానుల దినోత్సవం

**సూర్య, హుజురాబాద్**

ప్రపంచవ్యాప్తంగా వ్యవసాయంలో ట్రాక్టర్ల అద్భుతమైన ప్రాముఖ్యతను గుర్తించేందుకు ట్రాక్టర్ యజమానుల అంకితభావాన్ని గౌరవించేందుకు ప్రతి సంవత్సరం ఈనెల 6న ప్రపంచ ట్రాక్టర్ యజమానుల దినోత్సవం ని జరుపుకోవాలని డబ్ల్యూటిఓడి వ్యవస్థాపక అధ్యక్షులు పాడి రాజశేఖర్ రెడ్డి అన్నారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ వ్యవసాయ రంగంలో ఒక కొత్త సంచలనానికి దారి తీసే అవకాశం కలిగించే రోజని, ఈ దినోత్సవం ద్వారా ట్రాక్టర్ల అద్భుత కృషిని గుర్తించి, ప్రపంచవ్యాప్తంగా వ్యవసాయ ఆర్థిక వ్యవస్థలను బలపరిచే విధంగా దీనిని ప్రజలకు చేరువ చేయడమే లక్ష్యం అని అన్నారు. ట్రాక్టర్లు ఆధునిక వ్యవసాయాన్ని సమూలంగా మార్చాయని, పొలాలను దున్నడం, విత్తనం చల్లడం, పంటలను రవాణా చేయడం వంటి ఎన్నో కీలక పనుల్లో ట్రాక్టర్లు కీలక పాత్ర పోషిస్తున్నాయని, ప్రపంచ వ్యాప్తంగా ఉన్న ఆరు ఖండాల్లో ఇవి వ్యవసాయ అభివృద్ధికి మద్దతుగా నిలుస్తున్నాయని అన్నారు. ఈ యంత్రాలు సంవత్సరంలో 11 నెలల పాటు నిరంతరాయంగా పని చేస్తూ, వ్యవసాయ ఉత్పత్తి సామర్థ్యాన్ని మరింత పెంచుతాయని అన్నారు. నవంబర్ 6న జరుపుకోవడానికి ఈ తేదీకి ప్రత్యేకంగా ప్రాముఖ్యత ఉందని 6 అంకె ఆరు ఖండాలను సూచిస్తుందని, 11 అంకె ట్రాక్టర్లు 11 నెలల పాటు పనిచేసే విషయాన్ని గుర్తుచేస్తుందని ఆయన పేర్కొన్నారు. ఈ దినోత్సవం ద్వారా ట్రాక్టర్ యజమానుల అంకితభావాన్ని గౌరవించడం మాత్రమే కాకుండా, ప్రజల్లో కూడా వారి కృషి పట్ల గౌరవభావాన్ని పెంపొందించడానికి ఇది ఒక అద్భుతమైన అవకాశం అని, ప్రపంచ ట్రాక్టర్ యజమానుల దినోత్సవాన్ని యునైటెడ్ నేషన్స్ ఆర్గనైజేషన్ ద్వారా గుర్తింపునిచ్చేందుకు సర్వత్రా కృషి జరుగుతోందని అన్నారు.

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం

**సూర్య, వీణవంక**



వీణవంక మండలం రెడ్డిపల్లి గ్రామానికి చెందిన ఒడ్డేపల్లి వీరమ్మ అనారోగ్యంతో మరణించింది. విషయం తెలుసుకున్న రెడ్డిపల్లి మాజీ సర్పంచ్ పోతుల నర్సయ్య హుటాహుటిన వెళ్లి మృతి పట్ల ఆందోళన వ్యక్తం చేసి నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి తక్షణ సహాయం నిమిత్తం మృతురాలి కోడలు రజిత కు రూ. 2000 అందించి మానవత్వాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంలో మాజీ వార్డ్ మెంబర్లు ఒడ్డేపల్లి అరుణ, రాజయ్య, మండల వికలాంగుల సంఘ అధ్యక్షుడు పైడిమళ్ళ శ్రీనివాస్, ఒడ్డేపల్లి రాంబాబు, ఓదెలుతో పాటు పలువురు గ్రామస్తులు ఉన్నారు.

## రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ వ్యక్తికి రూ. ఒక లక్ష ఆర్థిక సహాయం అందించిన ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి

**సూర్య, జమ్మికుంట రూరల్**



జమ్మికుంట మండలంలోని మాచ నపల్లి గ్రామానికి చెందిన బొజ్జం తిరుపతిరెడ్డి ఇటీవల రోడ్డు ప్రమా దంలో గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందు తుండగా వైద్య చికిత్స కోసం హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి రూ. ఒక లక్ష ఆర్థిక సహాయం అందించారు. బాధితుడి చికిత్స ఖర్చుల కోసం ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి తన ఎమ్మెల్యే జీతం నుండి రూ.1 లక్ష సహాయం అందించి తన ఉదారతను చాటుకు న్నారు. ప్రజల కష్టాల్లో అండగా నిలుస్తూ, ఎల్లప్పుడూ ప్రజా సేవకు సిద్ధంగా ఉంటున్న కౌశిక్ రెడ్డికి ప్రజలు ఎల్లప్పుడూ అండగా ఉంటారు. ప్రజలకు అండగా నిలుస్తూ ప్రజాసేవలో మార్గదర్శకుడిగా నిలుస్తున్న ఆయనకు మనస్ఫూర్తిగా గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.

## విద్యార్థులకు అవగాహన కార్యక్రమం

**సూర్య, హుజురాబాద్**



బ్యాంకు లావాదేవీలపై, ఇతర అంశాలపై కెనరా బ్యాంక్ ఆధ్వర్యంలో మంగళవారం హుజురాబాద్ జిల్లా పరిషత్ ఉన్నత బాలికల పాఠశాల లో విద్యార్థులకు విజిలెన్స్ అవేర్నెస్ వీక్ లో భాగంగా అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా 6వ తరగతి నుండి 10వ తరగతి వరకు విద్యార్థులకు డ్రాయింగ్, క్విజ్ పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థులకు విజిలెన్స్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ అవగాహన కార్యక్రమంలో హుజురాబాద్ మండల విద్యాధికారి భూపతి శ్రీనివాస్, కెనరా బ్యాంకు మేనేజర్ శ్రావణ్ కుమార్, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు బొరగాల తిరుమల, ఉపాధ్యాయ బృందం ఆసియా, అర్చన, రాములు, ఈశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## లోయర్ మానేర్ డ్యామ్ లో మత్స్య కారుల వలల చోరీ

### - పోలీసు స్టేషన్ లో పిర్యాదు

**సూర్య, గన్నేరువరం**



గన్నేరువరం సమీపంలోని లోయర్ మానేర్ డ్యామ్ లో దొంగలు పడ్డారు. మానేరు జలాలను నమ్ము కొని చేపలు పట్టే జాలర్ల వలలు మాయం అయ్యాయి. 5 క్వింటాళ్ల చేపలను పెట్టేందుకు డ్యాం లో ఒడ్డు ప్రక్కన వేసిన వలలు, సుమారు ఆరు లక్షల విలువ గల వలలు సోమవారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు అపహరించుకుపోయారని,గత నెల రోజుల్లో ఐదు ఈవిధంగానే చోరీ చేశారని మత్స్య కారులు పోలీసు స్టేషన్‌లో మంగళవారం పిర్యాదు చేశారు.తక్షణం దొంగలను గుర్తించి తమకు న్యాయం చేయాలని వారు కోరారు.మండల పరిధిలోని గునుకుల కొండాపూర్ లో ట్రాక్టర్ ల బ్యాటరీలు, హైడ్రాలిక్ పట్టీలు దొంగతనం జరిగిన మరుసటి రోజే చేపల వలలు చోరీ కావడంతో పలు గ్రామాల ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.చేపల వలల దొంగలను తక్షణమే పట్టుకోవాలని, ముదిరాజ్ సంఘం నాయకులు పోలీసులను కోరారు. సంఘటన స్థలాన్ని ఏఎస్సై లక్ష్మినారాయణ పరిశీలించారు.

## పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలి

### - పెన్షనర్ల డిమాండ్

**సూర్య, హుజురాబాద్**



రాష్ట్ర ప్రభుత్వం సిపిఎస్ విధానాన్ని రద్దు పరిచి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని తెలంగాణ ఆల్ పెన్షనర్స్, రిటైర్డ్ పర్సన్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు చందుపట్ల జనార్దన్ అన్నారు. మంగళవారం హుజురాబాద్ రెవెన్యూ కార్యాలయం ముందు పెన్షనర్లు ఆందోళన నిర్వహించి అనంతరం తహశీల్దార్ కోడం కనకయ్యకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు జనార్దన్, గౌరవ అధ్యక్షులు నాగభూషణ చారిలు మాట్లాడుతూ పెండింగులో ఉన్న డిఏలను వెంటనే ప్రకటించి, రెండవ పిఆర్సీ ని జూలై 2023 నుండి అమలు పరచాలని అన్నారు. అర్హత కలిగిన ఈపిఎస్ పెన్షనర్లకు పెన్షన్ మంజూరు చేయాలని, పెన్షనర్ల కమ్యూటేషన్ తగ్గింపును 15 సంవత్సరముల నుండి 12 సంవత్సరములకు కుదించి స్పెషల్ టీచర్లకు నోషనల్ ఇంక్రిమెంట్స్ మంజూరు చేస్తూ పెన్షనర్లకు కూడా ప్రత్యేక తెలంగాణ ఇంక్రిమెంట్ ఇవ్వాలని వారన్నారు. ప్రతి జిల్లాలో వెల్ నెస్ సెంటర్ ను ఏర్పాటు చేసి, ఈహెచ్ఎస్ స్కీం అమలు పరుస్తూ గ్రాట్యుటీ 20 లక్షలకు పెంచుతూ పెన్షనర్లకు మెడికల్ అలవెన్స్ 3000 రూపాయలు మంజూరు చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ జిల్లా ఉపాధ్యక్షులు బొంగోని వెంకటయ్య, గరిగ చంద్రయ్య, సయ్యద్ మునీరుద్దీన్, బైరి ప్రకాష్, రాయికంటి రామకృష్ణయ్య, చీకట్ల సమ్మయ్య, మండల వీరస్వామి, శీలం మల్లేష్, గౌరీశెట్టి సాంబయ్య, తాటిపాముల కనకయ్య, తౌటం శ్రీహరి, దొంత హరికిషన్, గాజర్ల బుచ్చిరాజం, గాజు గంగయ్య, అబ్దుల్ రహీం, తాళ్ల రామకిష్టం, మూల రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద యువతి పెళ్లికి పుస్తె మట్టెలు అందజేత

**సూర్య, ముస్తాబాద్**



చికోడ్ గ్రామానికి చెందిన నిరుపేద యువతి వివాహానికి, గూడెం గ్రామానికి చెందిన చిట్నేని మాధవి వేంకటేశ్వరావుల దృష్టికి, బాధ నరేష్ తమ పరిస్థితిని తెలియజేయగా వారు వెంటనే స్పందించి యువతి వివాహానికి పుస్తే మట్టెలు చీర అందించారు. చికోడ్ గ్రామానికి చెందిన గున్నాలా రమేష్ గౌడ్ 2 వేలా రూపాయల ఆర్థిక సహాయం అందించారు.మండలంలోని నిరుపేద యువతుల వివాహాలకు ఆర్థిక సహాయం అందిస్తున్న మాధవి వేంకటేశ్వర రావు లకు బాధ నరేష్, ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి బాధ నరేష్,ఓబీసీ మోర్చ మండల ప్రధాన కార్యదర్శి గున్నాల రమేష్ గౌడ్,వార్డ్ మెంబర్ రాజు యాదవ్, గ్రామశాఖ అధ్యక్షులు గూడ బలేశ్వర్ రెడ్డి,కుటుంబ సభ్యులు,గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## మండల కేంద్రంలో చేప పిల్లల పంపిణీ

**సూర్య-కథలాపూర్**



మండల కేంద్రంలో మంగళవారం ప్రభుత్వం అందిస్తున్న చేప పిల్లలను ఎంపిడిఓ శంకర్, ఫిషర్మెన్ రాష్ట్ర కార్యదర్శి కల్లెడ గంగాధర్ లు పంపిణీ చేశారు. మండలంలోని 33 కుంటలకు లక్షా తొంభై నాలుగు వేల ఐదు వందల యాభై ఆరు చేప పిల్లలను లబ్ధిదారులకు అందజేశారు.ఈ సందర్భంగా ఎంపీవో రాజ శేఖర్,ఎఈవోలు శేఖర్, హరీశ్, సంఘ పెద్దలు కల్లెడ శంకర్, మత్స్య గంగ భూమయ్య, కల్లెడ రాజ ప్రసాద్, కల్లెడ శంకర్ తదితరులు ఉన్నారు.

## విద్యుత్ ప్రమాద బాధిత కుటుంబాలకు సెస్ అండగా ఉంటుంది

### - రాజన్న సిరిసిల్ల జిల్లా సెస్ వైస్ చైర్మన్ దేవరకొండ తిరుపతి

**సూర్య, కోనరావుపేట**



విద్యుత్ ప్రమాద బాధిత కుటుంబాలకు సెస్ సంస్థ అండగా ఉంటుందని సెస్ వైస్ చైర్మన్ దేవరకొండ తిరుపతి అన్నారు. కోనరావుపేట మండలంలోని భూక్యారెడ్డి తండా గ్రామానికి చెందిన భూక్యా కిషోర్ (29)విద్యుదాఘాతంతో గత సంవత్సరం మృతిచెందగా, బాధిత కుటుంబానికి సెస్ సంస్థ నుండి రూ.5 లక్షలు చెక్కు మంజూరు కాగా మంగళవారం మృతుడి భార్య విజయ ఆయన అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యుత్ ప్రమాద బాధిత కుటుంబానికి అండగా ఉండేందుకు సెస్ నుంచి రూ. 5 లక్షలు మంజూరు అయ్యాయని అన్నారు. రూ. 4.50 లక్షలు కుటుంబ సభ్యుల పేరు మీద ఫిక్స్ డిపాజిట్ తో పాటు, రూ. 50 వేలు ఖర్చుల నిమిత్తం విడివిడిగా చెక్కులు అందించమన్నారు. విద్యుత్ ఘాతానికి ప్రమాదవశాత్తు మృతి చెందిన కుటుంబాలను ఆదుకుంటామని అన్నారు.జిల్లాలో ఏవైనా విద్యుత్ సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో సెస్ ఏఈ దివ్య, ఎల్లారెడ్డిపేట సెస్ మాజీ డైరెక్టర్ కుంబాల మల్లారెడ్డి, సెస్ సిబ్బంది,గ్రామస్తులు పాల్గొన్నారు.



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

రాజన్న సిరిసిల్ల

బుధవారం 6 నవంబర్ 2024




# కేసుల ఛేదనలో సీసీ కెమెరాల పాత్ర కీలకం

**- సీసీ కెమెరాల ఏర్పాటుకు ముందుకు రావాలి - వల్లంపట్ల గ్రామస్థులకు అభినందనియం**

**- రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్**

**సూర్య. ఇల్లంతకుంట**

నేరాల నియంత్రణ, కేసుల చేదనలో సిసి కెమెరాలు కీలక పాత్ర వహిస్తాయని రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ అఖల్ మహాజన్ అన్నారు. మంగళవారం మండలంలోని వల్లంపట్ల గ్రామంలో గ్రామస్థుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 07 సీసీ కెమెరాలను గ్రామ ప్రజలతో కలిసి ప్రారంభించిన అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో సీసీ కెమెరాల వల్ల ఎన్నో ఉపయోగాలు ఉన్నాయని, గ్రామంలో ఏ చిన్న సంఘటన జరిగినా సీసీ కెమెరాల ద్వారా వెంటనే తెలుసుకోవచ్చని, గ్రామాల్లో సీసీ కెమెరాలు మరింత భద్రత కల్పిస్తాయని, సీసీ కెమెరాల ద్వారా జిల్లాలో చాలా కేసులు చేదించడం జరిగిందని తెలిపారు. నేరాల నియాత్రణలో కేసుల ఛేదన సమయంలో సీసీ కెమెరాలు ఎంతగానో ఉపయోగపడతాయని గ్రామలలో రాత్రింబవళ్లు ప్రజలకు రక్షణగా



నిలుస్తాయన్నారు.పోలీస్ స్టేషన్ పరిధిలోని సీసీ కెమెరాలు లేని గ్రామస్తులు, ప్రజా ప్రతినిధులు, వ్యాపారస్తులు సీసీ కెమెరాలు ఏర్పాటుకు ముందుకు వచ్చి పోలీస్ పోలీస్ వారికి సహకరించాలని కోరారు.వాహన దారులు తప్పకుండా ట్రాఫిక్ రోడ్డు భద్రత నియమాలు పాటించాలని, హెల్మెట్ తప్పకుండా ధరించల న్నారు. గ్రామాల్లో ఇరు వర్గాల మధ్యవర్తిత్వం చేస్తూ సమస్యలు పరిష్కారం చేస్తాం అంటూ డబ్బులు డిమాండ్ చేస్తే కఠిన చర్యలు తీసుకో వడం జరుగుతుందని, కులం పంచాయితీ పేరుతో కుల బహిష్కరణకు పాల్పడిన కఠిన చర్యలు తప్పవని, అలాంటి వారి సమాచారం పోలీస్ వారికి అందించకలని అలాంటి వారిపై కఠిన చర్యలు పోలీస్ శాఖ తీసుకుంటుందని చెప్పారు. సమస్య ఉంటే నిర్భయంగా పోలీస్ వారిని సంప్రదించాలని, గ్రామాల్లో గంజాయి, అసాంఘిక కార్యకలపాపై పోలీస్ వారికి సమాచారం అందించాలని కోరారు. డిఎస్పీ చంద్ర శేఖర్ రెడ్డి,సిరిసిల్ల రూరల్ సి.ఐ మొగిలి, ఎస్.ఐ శ్రీకాంత్ గౌడ్, సిబ్బంది, గ్రామస్థులు పాల్గొన్నారు.



# ఆర్టీసీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

**- ఆర్టీసీ జాయింట్ యాక్షన్ కమిటీ సిరిసిల్ల**

**సూర్య సిరిసిల్ల టౌన్**

తెలంగాణ ఆర్టీసి కార్మికుల పెండింగ్ సమస్యలను పరిష్కారించాలని రాజన్న సిరిసిల్ల జిల్లా తెలంగాణ జాయింట్ యాక్షన్ కమిటీ కోరింది. సిరిసిల్ల ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆర్టీసీ జేఏసీ చైర్మన్ రాం రెడ్డి మాట్లాడుతూ ఆర్టీసి ఉద్యోగులను ప్రభుత్వంలో విలీనం చేయడానికి గెజిట్ విడుదల అయినందున అపాయింటెడ్ డేట్ ప్రకటించి జీవో విడుదల చేయాలన్నారు.గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఆర్టీసీ ఉద్యోగులకు ఇచ్చిన హామీలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆర్టీసీని,ఉద్యోగులను ప్రభుత్వంలో విలీనం చేస్తూ వారి సమస్యలను నెరవేర్చాలని కోరారు.కాంగ్రెస్




ప్రభుత్వం వచ్చి11 నెలలు గడుస్తున్న ఇచ్చిన హామీలను నెరవేర్చలేనందున కార్మికుల సమస్యల కోసం నల్లబ్యాడ్జీలతో నిరసన ప్రదర్శనలు, సామూహిక నిరాహార దీక్షలు చేస్తున్న ప్రభుత్వం నుండి ఎలాంటి స్పందన లేదన్నారు. అదేవిధంగా ట్రేడ్ యూనియన్లను పునరుద్ధరించి 2021 వేతన సవరణ చేయాలన్నారు.2017 వేతన ఎరియర్స్ ఇస్తూ అలవెన్సను పెంచి,ప్రైవేటు బస్సులను రద్దు చేస్తూ,ఆర్టీసికి కొత్త బస్సులు కొనుగోలు చేయాలని కోరారు.ప్రభుత్వ జీవో నెం.30 లో పేర్కొనబడిన ఉత్తర్వుల ప్రకారం ఆర్టీసి ఉద్యోగులకు వయసు పరిమితిని 44 సంవత్సరా లకు పెంచాలని డిమాండ్ చేశారు. ఆర్టీసీ సమస్యలను పరిష్కరిస్తూ కార్మికులకు న్యాయం చేయాలని కోరారు.లేనియెడల సమస్యల పరిష్కారానికి దశలవారీ ఉద్యమాలకు జాయింట్ యాక్షన్ కమిటీ శ్రీకారం చుట్టిందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కమిటీ కో చైర్మన్ ఎం.లక్ష్మణ్,జి.పి సింగ్,సభ్యులు పి.దేవయ్య, ప్రకాష్,శ్రీనివాస్,రఘు నాయక్, మదన్, గణేష్, బి.శ్రీనివాస్,శ్రీహరి,ప్రవీణ్ పాల్గొన్నారు.

## గల్ఫ్ చేసిన గాయం... సాయం చేసి ఆదుకుందాం..

**-అప్పుల బాధతో గల్ఫ్ కార్మికుడి ఆత్మహత్య**

**-ఆపన్న హస్తం కోసం ఎదురుచూస్తున్న గల్ఫ్ కార్మికుడి కుటుంబం**

**సూర్య, గంభీరావుపేట**

ఉన్న ఊరిలో ఉపాధి లేక గల్ఫ్ దేశం వెళ్లి నాలుగు రాళ్లు వెనకేసుకుందామని దుబాయ్ వెళ్లిన వ్యక్తికి ఉపాధి దొరకక స్వదేశానికి తిరిగి వచ్చి అప్పుల బాధతో ఆత్మహత్య చేసుకున్నాడు.భార్య ఇద్దరు చిన్నారులు దిక్కు తోచని స్థితిలో ఆపన్న హస్తం కోసం ఎదురుచూస్తున్నారు. గంభీరావుపేట మండలం ముచ్చర్ల గ్రామానికి చెందిన ఆవునూరి భాస్కర్ (28)ఉన్న ఊరిలో ఉపాధి లేక బతుకుదెరువు కోసం అప్పులు చేసి మూడుసార్లు దుబాయ్ బాట పట్టాడు. వెళ్లిన ప్రతిసారి సరైన పని లేక నానా అవస్థలు పడ్డాడు.ఉపవాసం ఉండే పరిస్థితులు రావడంతో స్వదేశానికి తిరిగి వచ్చాడు. గల్ఫ్ కోసం చేసిన అప్పులు తీర్చలేక వారం రోజుల క్రితం ఆత్మహత్య చేసుకు న్నాడు.

**- కుటుంబ పరిస్థితి అంతంతే**





మధ్యతరగతి కుటుంబం భాస్కర్‌ది. భార్య కవిత బీడీలు చుడుతూ జీవనం కొనసాగిస్తుంది. వీరికి ఇద్దరు పిల్లలు కుమారుడు లిస్వంత్ (07), కూతురు హాసిక (03) ఉన్నారు. గల్ఫ్ దేశం కోసం భర్త చేసిన అప్పులు రూ.5లక్షలకు పైబడి ఉన్నాయి. కుటుంబం పెద్ద దిక్కు ఆత్మహత్య చేసుకోవడంతో దిక్కుతోచని స్థితిలో ఆ కుటుంబం ఆపన్న హస్తం కోసం ఎదురుచూస్తోంది.

**- ఆర్థిక సాయం అందించడానికి**

దేవరాజ్: గూగుల్ పే, ఫోన్ పే నంబర్: 6303185343

మెతుకు రాజశేఖర్: ఫోన్ పే: 8978419973

## స్థానిక అవసరాలకు ఇసుకకు అనుమతులు ఇవ్వాలి

**- బిఆర్ఎస్ నాయకులు తహశీల్దార్ కు వినతి పత్రం**

**సూర్య.ఇల్లంతకుంట**

మండలంలోని అన్నీ గ్రామాల ప్రజలకు స్థానిక అవసరాలకు ఇసుక అందుబాటులో లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని,అనుమతులు ఇవ్వాలని తహసీల్దార్ ఫారుఖ్‌కు మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పల్లే నర్సింహారెడ్డి ఆధ్వర్యంలో సోమవారం వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా పల్లె నర్సింహారెడ్డి మాట్లాడుతూ దళారుల వద్ద కొనుగోలు చేయాలంటే ఒక్కో ట్రాక్టర్ ఇసుకకు 4వేల నుండీ 5వేల వరకు విక్రయాలు జరుగుతున్నాయని,ఇసుక అందుబాటులో లేక నిర్మాణాలు నిలిసిపోయాయని పేర్కొన్నారు. ప్రభుత్వ నిబంధనల మేరకు ఇసుక అనుమతులు ఇవ్వాలని



డిమాండ్ చేశారు. వీరిలో మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ ఏంద్ర చందన్, ప్యాక్స్ డైరెక్టర్లు రాంరెడ్డి, మనోహర్ రెడ్డి, మాజీ కో అప్షన్ సభ్యులు ఎండి సలీం, రఘు, సొల్లు శ్రీనివాస్, దాసరి ఐలేష్‌లతో పాటు వివిధ గ్రామాల నాయకులు పాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రాల్లోనే రైతులు ధాన్యం విక్రయించాలి

**-కొనుగోలు కేంద్రాల సందర్శనలో కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ**

**సూర్య రాజన్న సిరిసిల్ల**



రైతులు తాము పండించిన పంట ఉత్పత్తులను ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించి మద్దతు ధర పొందాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ పిలుపు నిచ్చారు. సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని పెద్ద బోనాల, చిన్న బోనాల, ముష్టిపల్లి, సర్దాపూర్ ల్లోని కొనుగోలు కేంద్రాలను కలెక్టర్ మంగళవారం పరిశీలించారు. అనంతరం రైతులతో మాట్లాడారు. రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన పంటను ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించాలని కోరారు. ఆయా కేంద్రాల్లో అన్ని సౌకర్యాలు కల్పించామని తెలిపారు. జిల్లాలో ఐకేపీ, మెప్మా, పీఏ సీ ఎస్, డీసీఎంఎస్ విభాగాల ఆద్వర్యంలో ఇప్పటికే 246 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశామని వెల్లడించారు. సీసీఐ ఆద్వర్యంలో దాదాపు ఐదు కొనుగోలు కేంద్రాలు ప్రారంభించామని తెలిపారు. వరి, పత్తి పండించిన రైతులు తమ పరిధిలోని కేంద్రాలకు పంట ఉత్పత్తులను తరలించాలని సూచించారు.

## బండి సంజయ్‌కి ఘన స్వాగతం

**- బీఆర్ అంబేద్కర్ చిత్రపటం అందజేసిన దళిత మోర్చా నేత సంటి మహేష్**

**సూర్య వేములవాడ**



వేములవాడ నియోజకవర్గ పర్యటనను విచ్చేసిన కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్‌కి మంగళవారం భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వేములవాడ రెండవ బైపాస్ రహదారి వద్ద బండి సంజయ్‌కి జిల్లా అధ్యక్షులు ప్రతాప రామకృష్ణ నేతృత్వంలో దళిత మోర్చా జిల్లా అధ్యక్షులు సంటి మహేష్ డాక్టర్ బీఆర్ అంబేద్కర్ చిత్రపటం అందజేశారు. ఈ సందర్భంగా బండి సంజయ్ పర్యటన విజయవంతంగా పూర్తి కావాలని కోరుకున్నారు. వారి వెంట జిల్లా ప్రధాన కార్యదర్శి రేగుల మల్లికార్జున్, బండ మల్లేశం, రేగుల సంతోష్ బాబు, గోపు బాలరాజు, చిక్కుడు మల్లేశం, రేగుల శ్రీకాంత్, తదితరులు ఉన్నారు.

## అంబేద్కర్ యువజన సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక

**సూర్య బోయినపల్లి**



బోయిన్పల్లి మండలం విలాసాగర్ గ్రామంలోని అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేసి నూతన కమిటీ ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా సుంకపాక విక్రం బాబు, ఉపాధ్యక్షులు జోగు శంకర్, గౌరవ అధ్యక్షులుగా సుంకపాక ప్రవీణ్ జోగు రవీందర్, దుమల రామస్వామి, కోశాధికారిగా సుంకపాక సురేష్, ప్రధాన కార్యదర్శులుగా కొంకటి సతీష్, జిల్లెల్ల మధు కార్యదర్శిగా బొడ్డు అనిల్, సలహాదారులుగా సుంకపాక లక్ష్మణ్, కల్లేపల్లి సతీష్, దావా కనుకయ్య, గౌరవ సభ్యులుగా దమ్మ వెంకటరమణ, పర్లపల్లి మధు, సుంకపాక అంజయ్య, కొంకటి మధు, బొడ్డు శంకర్లను ఎన్నుకున్నారు.

## గడువు లోపు ఎమ్మెల్సీ ఓటర్ నమోదు చేసుకోవాలి

**- నియోజకవర్గ ఓటరు నమోదు ప్రతినిధి పొలాస నరేందర్**

**సూర్య వేములవాడ**



కరీంనగర్-మెదక్-నిజామాబాద్-అదిలాబాద్ పట్టభద్రుల, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల స్థానాలకు ఓటరు నమోదు కార్యక్రమం గడువు నవంబర్ 6వ తేదీన ముగియనుండడంతో అహర్వత కలిగిన పట్టబద్రులు, ఉపాధ్యాయులు ఓటరుగా నమోదు చేసుకోవాలని నియోజకవర్గ ఓటరు నమోదు ప్రతినిధి, బీఆరెస్ నాయకుడు పొలాస నరేందర్ అన్నారు. పట్టబద్రుల, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానాలకు ఓటరు నమోదు ఆశించినంతగా జరగలేదని, ఓటరు నమోదుకు గడువును పెంచాలని, రాష్ట్ర ప్రభుత్వాన్ని, రాష్ట్ర ఎన్నికల సంఘాన్ని కోరారు. ప్రభుత్వము నుండి కానీ రాష్ట్ర ఎన్నికల సంఘం నుండి కానీ నేటి వరకు స్పష్టత రానందున, గడువు ఈ నెల 6వ తేదీతో ముగియనున్నందున అర్హులైన పట్టభద్రులు, ఉపాధ్యాయులు తప్పని సరిగా గడువు లోపు ఓటరుగా నమోదు చేసుకొని ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. కరీంనగర్, నిజామాబాద్, మెదక్,ఆదిలాబాద్ జిల్లాలో ఇప్పటి వరకు నమోదైన ఓటరు లిస్ట్ ను పరిశీలించి, నమోదుకు మరింత గడువును పెంచాలని ప్రభుత్వాన్ని, ఎన్నికల సంఘాన్ని కోరారు.

# ఫిర్యాదుదారులకు సమస్య పరిష్కారం అవుతుందనే నమ్మకాన్ని కల్గించాలి.

## - జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ - పోలీస్ స్టేషన్ కు వార్షిక తనిఖీకై జిల్లా ఎస్పీ.

## - ఇల్లంతకుంట పోలీసుల పని తీరు భేష్

**సూర్య, ఇల్లంతకుంట**

వివిధ సమస్యలతో పోలీస్ స్టేషన్ కు వచ్చే పిర్యాదుదారులకు సమస్య పరిష్కారం అవుతుందనే నమ్మకాన్ని వారికి కల్గించాలని, పిర్యాదులపై తక్షణమే స్పందిస్తూ కేసులు నమోదు చేయాలని రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ అన్నారు.మంగళవారం ఇల్లంతకుంట పోలీస్ కు వార్షిక తనిఖీ సందర్భంగా ఎస్పీ సందర్శించారు.అనంతరం ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ అధికారులు,విలేజ్ పోలీస్ అధికారులు క్షేత్ర స్థాయిలో గ్రామాలలో సందర్శించాలని సూచించారు.వార్షిక తనిఖీల్లో భాగంగా ఇల్లంతకుంట స్టేషన్ తనిఖీచేసి రిసెప్షన్ సిబ్బంది పనితీరును,ఫిర్యాదులపై ఎలాంటి చర్యలు తీసుకోవడం జరిగింది,పెండింగ్ కేసులు,నిందితుల అరెస్ట్, రౌడీ షీటర్ల వివరాలు,రోడ్డు ప్రమాదాల నివారణకు తీసుకుంటున్న చర్యలు,కోర్ట్ లో పెండింగ్లో వున్న కేసులు వాటికి సంబందించిన దర్యాప్తు వివరాలను అధికారులను అడిగి తెలుసుకొని స్టేషన్ లో నిర్వహిస్తున్న పలురకాల రికార్డులను పరిశీలించి స్టేషన్ పరిధిలో శాంతి భద్రతల పరిరక్షణలో ఇల్లంతకుంట పోలీస్ స్టేషన్ అధికారుల, సిబ్బంది పని తీరు భేషుగ్గా ఉందని వుందన్నారు. పోలీస్ అధికారులు, సిబ్బంది తరచు గ్రామాల్లో క్షేత్ర స్థాయిలో పర్యటిస్తూ ప్రజలతో సత్సంబంధాలు కలిగి ఉండి గ్రామాల్లో ఏదైనా సంఘటనలు జరిగితే వెంటనే ఉన్నతాధికారులు తెలిసేలా ఇన్ఫర్మేషన్ వ్యవస్థ పటిష్టం చేయాలన్నారు. స్టేషన్ పరిధిలో విజిబుల్ పోలీసింగ్ అమలు చేస్తూ, స్టేషన్ పరిధిలోని రౌడి షీటర్స్,హిస్టరీ షీటర్స్,అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై నిఘా కఠినతరం చేయాలన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు స్టేషన్ పరిధిలో వాహనాల తనిఖీ , డ్రంక్ అండ్ డ్రైవ్ లు ఏర్పాటు చేయాలని, గంజాయి కిట్ల సహాయంతో అనుమానిత వ్యక్తులకు టెస్ట్ లు నిర్వహించాలని,స్టేషన్ పరిధిలో గంజాయి నివారణకు పకడ్బందీగా చర్యలు చెపట్టాలని,గంజాయికి సంబంధించిన సమాచారం సబంధిత పోలీస్ వారికి లేదా, డయల్100 కి సమాచారం అందించేలా ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. అధికారులకు,సిబ్బంది కి ఏమైనా సమస్యలు ఉన్నాయా అని, ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకొని రావాలని సూచించారు. పోలీస్ఈ స్టేషన్ ఆవరణలో ఎస్పీ మొక్కలను నాటారు. కార్యక్రమంలో డిఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి,సిరిసిల్ల రూరల్ సి.ఐ మొగిలి,ఎస్.ఐ శ్రీకాంత్ గౌడ్, సిబ్బంది ఉన్నారు.





# శ్రీ సీతారామ చంద్ర స్వామిని దర్శించుకున్న 'బండి సంజయ్'



**సూర్య వేములవాడ**

వేములవాడ రాజన్న ఆలయ దత్తత ఆలయం మామిడిపల్లి శ్రీ సీతా రామచంద్ర స్వామిని కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు, కేంద్ర హోమ్ సహాయమంత్రి బండి సంజయ్ మంగళవారం దర్శించుకొని, ప్రత్యేక పూజలు చేశారు. ఆలయానికి విచ్చేసిన బండి సంజయ్ కి ఆలయ అర్చకుల స్వస్తి వేదమంత్రోత్సరణలతో స్వాగతం పలికారు. స్వామి వారి దర్శనం అనంతరం ఆలయ అర్చకులు వేదోక్త ఆశీర్వదించారు. ఆలయ ఈఓ కె వినోద్ రెడ్డి శేష వస్త్రం కప్పి లడ్డు ప్రసాదం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఈఈ రాజేష్, ఏఈఓ బి శ్రీనివాస్ లతో పాటుగా బిజెపి సీనియర్ నాయకులు ప్రతాప రామకృష్ణ, చెన్నమనేని వికాస్ లు ఉన్నారు.

# పిడిఎస్ బియ్యం పట్టివేత

**సూర్య ఇబ్రహీంపట్నం**

వర్షకొండ గ్రామ శివారులో ఇబ్రహీంపట్నం ఎస్సై అనిల్ తమ సిబ్బందితో యుక్తంగా వాహనాలు తనిఖీ చేస్తుండగా వాహనంలో దాదాపుగా 5 క్వింటాళ్ల పిడిఎస్ రైస్ ఉన్నట్లుగా గుర్తించడం జరిగింది.బియ్యాన్ని తరలిస్తున్న మోర్తాడ్ గ్రామానికి చెందిన ఇమ్రాన్ హైమద్ ,అతని వాహనాన్ని పోలీస్ స్టేషన్ కి తీసుకువచ్చి కేసు నమోదు చేయడం జరిగిందని ఎస్సై తెలిపారు.



# కరీంనగర్ అభివృద్ధికి నిధులుకేటాయించడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయి

## - బిఆర్ఎస్ పార్టీ నగర అధ్యక్షులు చల్ల హరిశంకర్

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

కరీంనగర్ అభివృద్ధికి నిధులుకేటాయించడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని బిఆర్ఎస్ పార్టీ నగర అధ్యక్షులు చల్ల హరిశంకర్ అన్నారు.కరీంనగర్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ పది నెలల కాంగ్రెస్ పాలనలో కరీంనగర్ చీకటి నగరంగా మారింది,ప్రజలను ఇబ్బందులు పెట్టి సంతోషపడడమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమా.. ప్రజలకు బిఆర్ఎస్ అండగా ఉంటుంది వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తుంది అని అన్నారు.కరీంనగర్ అభివృద్ధిపై అటు కేంద్ర మంత్రి బండి... ఇటు రాష్ట్ర మంత్రి పొన్నం చొరవ చూపాలని కోరారు. నాటి బిఆర్ఎస్ ప్రభుత్వం... స్వరాష్ట్రంలో పండుగలను గొప్పగా నిర్వహించింది ..కాంగ్రెస్ పాలనలో పండుగల ప్రభావం లేకుండా పోయింది .. దీపావళి పండుగ వేళ... దక్షిణ భారతదేశంలో 2వ దైన తీగెల వంతెన చీకట్లో మగ్గిపోయింది... తీగల వంతెన పై ఉన్న ఎల్ఈడీ లైట్లు... రోడ్డుకు ఇరువైపులా ఉన్న లైట్లు చెడిపోతే పట్టించుకునే వారు లేకుండా పోయారు అని అన్నారు. ఎన్టీఆర్ విగ్రహం నుండి ఒద్యారం వరకు ఏర్పాటు చేసిన లైట్లలో సగం వెలగడం లేదు... ఆహ్లాదకరమైన



వాతావరణం కోసం నగరంలో 14 జంక్షన్ లను లేటెస్ట్ ఫౌంటెన్ లతో గొప్పగా అభివృద్ధి చేస్తే... ఇప్పుడు కాంగ్రెస్ పాలనలో వాటి పరిస్థితి మూన్నాళ్ళ ముచ్చటగా మారిపోయింది అని అన్నారు. కొత్తగా మంజూరు చేసి ఏర్పాటు చేయడం మాట పక్కన పెడితే... ఉన్నవాటికి మరమ్మత్తులు చేయించాలనే చిత్తశుద్ధి కాంగ్రెస్ పాలకులకు లేకుండా పోయింది.. మేము కొత్తగా ఏర్పాటు చేయమని చెప్పడం లేదు ఉన్న వాటికి మరమ్మత్తులు చేపించాలని కోరుతున్నాం అని అన్నారు. నగరంలోని ఆర్ అండ్ బి రోడ్లు చెడిపోతే చివరకు మరమ్మత్తులు కూడా చేయించలేని పరిస్థితిలు నెలకొన్నాయి. స్వరాష్ట్రంలో అటు బిఆర్ఎస్ ప్రభుత్వం... ఇటు మాజీ మంత్రి గంగుల కరీంనగరాన్ని... హైదరాబాదు తర్వాత రెండవ గొప్ప నగరంగా తీర్చిదిద్దితే... గడిచిన 10 నెలల పాలనలో కాంగ్రెస్ చీకటి నగరంగా తీర్చిదిద్దింది అని అన్నారు. మరమ్మత్తులపై అధికారులను ప్రశ్నిస్తే డొంకతిరుగుడు సమాధానాలు చెప్తున్నారే తప్ప పట్టించుకోవడం లేదు...కేంద్రంలో మూడవసారి బిజెపి అధికారంలోకి వచ్చి ఆరు నెలలు గడిచిపోయింది... తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి పది నెలలు గడిచిపోయింది... కానీ ఇప్పటివరకు అటు కేంద్ర ప్రభుత్వం ఇటు రాష్ట్ర ప్రభుత్వం కరీంనగర్ అభివృద్ధి కోసం ఒక్క రూపాయి కేటాయించలేదు అని అన్నారు. ఈ సమావేశంలో బిఆర్ఎస్ పార్టీ నగర ప్రధాన కార్యదర్శి గడ్డం ప్రశాంత్ రెడ్డి,బిఆర్ఎస్ పార్టీ మైనార్టీ అధ్యక్షులు షౌకత్, బిఆర్ఎస్ పార్టీ నగర యూత్ అధ్యక్షులు దీకొండ కుల్దీప్ వర్మ, బిఆర్ఎస్ పార్టీ మైనార్టీ ప్రధాన కార్యదర్శి వాజిద్, బిఆర్ఎస్ పార్టీ కరీంనగర్ నియోజకవర్గ యూత్ ప్రధాన కార్యదర్శి గంగాధర చందు,బిఆర్ఎస్ పార్టీ 55 డివిజన్ అధ్యక్షులు చేతి చంద్రశేఖర్, బిఆర్ ఎస్ పార్టీ 37వ డివిజన్ అధ్యక్షులు ఆరె రవి గౌడ్, 37వ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ యూత్ అధ్యక్షులు నాగుల కిరణ్ కుమార్ గౌడ్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఎడబోయిన శ్రీనివాసరెడ్డి, అను మల్ల ఉమా శంకర్ పాల్గొన్నారు.

# విద్యార్థులను తీర్చిదిద్దాల్సిన బాధ్యత ఉపాధ్యాయులదే

## - కలెక్టర్ పమేలా సత్పతి

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

విద్యార్థులకు సులభమైన పద్ధతుల్లో పాఠాలు బోధిస్తూ వారిని జ్ఞానవంతులుగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉందని కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు.మంగళవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో జిల్లాలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లోని సైన్స్ ఉపాధ్యాయులకు జిల్లా విద్యాశాఖ, రాయల్ సొసైటీ ఆఫ్ కెమిస్ట్రీ బెంగళూరు ఆధ్వర్యంలో వర్క్ షాప్ ప్రారంభించారు.ఈ నెల 8 వరకు నిర్వహించే వర్క్ షాప్ లో మొదటి రెండు రోజులు భౌతిక శాస్త్ర ఉపాధ్యాయులు, చివరి రెండు రోజులు బయాలజీ ఉపాధ్యాయులు పాల్గొంటారు. వర్క్ షాప్ లో సరళమైన బోధనా పద్ధతులు, సైన్స్ అంశాలపై అవగాహన కల్పిస్తారు. దీనికి కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఉపాధ్యాయులు నిత్య విద్యార్థిలా నేర్చుకుంటూ .. ఓపికతో పాఠాలు చెప్పాలన్నారు. వెనుకబడిన పిల్లలపై ప్రత్యేక దృష్టి సారించి మార్గ నిర్దేశనం చేయాలన్నారు.ఎక్కువ సైన్స్ సమాచారం ఆంగ్లంలో ఉందని.. ఉపాధ్యాయుడు ఆంగ్లంపై పట్టు సాధించాలన్నారు. విజ్ఞాన శాస్త్ర బోధన కుతూహలంగా వుండాలని అన్నారు. ప్రశ్నతోనే మొదలై పిల్లల్లో ఒక ఆసక్తికరంగా బోధించాల్సిన అవసరం వుందనీ తెలిపారు. చుట్టూ పరిసరాల మీద అవగాహన పెంచుకోవాల్సిన ఆవశ్యకతను గురించి చెప్పి మార్పులను గమనించి ముందుకెళ్ళాలని అన్నారు. పిల్లల్లో నిద్రాణమైన శక్తిని వెలికి తీసినపుడే ఆవిష్కరణలు, అద్భుతాలు జరుగుతాయని అభిప్రాయ పడ్డారు. ముందుగా విద్యార్థుల విద్యా సామర్థ్యాలను గుర్తించి తదనుగుణంగా ముందుకెళ్ళాలని చెప్పారు. విదార్థులు సొంతంగా నేర్చుకునేలా ప్రయోగాల ద్వారా పాఠాలు బోధించాలన్నారు. విద్యార్థులు ప్రాథమిక అంశాలపై పట్టు సాధించేలా చేసి.. ప్రశ్నించడం ఆలోచించడం నేర్పించాలన్నారు.ఈ కార్యక్రమంలో క్వాలిటీ కో ఆర్డినేటర్ కర్ర అశోక్ రెడ్డి, డి.సి. ఇ.బి. కార్యదర్శి మారం స్వదేశీ కుమార్, సైన్సు అధికారి చాడ జయ పాల్ రెడ్డి, మండల విద్యాధికారి ప్రమోద, జెండర్ ఈక్విటీ కో ఆర్డినేటర్ డా. కృపారాణి, రిసోర్సు పర్సన్లు డా.వి. జయతీర్థరావు, పద్మప్రభు, పీర్షవళి, కరీమా అంజూమ్, కె.ఎస్. అనంతాచార్య, ఎం. శ్రీనివాస్, ఓదెలు కుమార్ పాల్గొన్నారు .వివిధ మండలాల పాఠశాలల నుండి 220 మంది ఉపాధ్యాయులు పాల్గొన్నారు.




# పారా బాయిల్డ్ రైస్ మిల్లర్లకు ధాన్యం కేటాయించాలి

## -త్వరలో బ్యాంక్ గ్యారంటీ అందజేస్తాం

## -అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ కు వినతి పత్రం అందజేసిన పారా బాయిల్డ్ రైస్ మిల్లర్లు

**సూర్య రాజన్న సిరిసిల్ల**

జిల్లాలో ఖరీఫ్ సీజన్ 2024-25 ధాన్యం తమకు కేటాయించాలని పారా బాయిల్డ్ రైస్ మిల్లర్లు అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ కు మంగళవారం వినతి పత్రం అందజేశారు. జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం లో అదనపు కలెక్టర్ ను పారా బాయిల్డ్ రైస్ మిల్లర్లు కలిశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. తమకు ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల ద్వారా కేటాయించే ధాన్యానికి సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం నిబంధనల ప్రకారం బ్యాంక్ గ్యారంటీ



త్వరలోనే అందజేస్తామని తెలిపారు. తమకు కేటాయించే ధాన్యానికి మాత్రమే బ్యాంక్ గ్యారంటీ ఇస్తామని స్పష్టం చేశారు. కొనుగోలు కేంద్రాల ద్వారా పాత గన్ని బ్యాగుల్లో ధాన్యం పంపాలని, ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియాకు ఇచ్చే బియ్యానికి సరిపడా కొత్త గన్ని బ్యాగులు ఇవ్వాలని, తమకు సన్న ధాన్యం కేటాయించవద్దని కోరారు. 2023-24 రబీ సీజన్ నిల్వల ప్రాతిపదికన పారా బాయిల్డ్ రైస్ మిల్లులకు ధాన్యం కేటాయించాలని అదనపు కలెక్టర్ కు వినతి పత్రం అందజేశారు. వినతి పత్రం అందజేసిన వారిలో పారా బాయిల్డ్ రైస్ మిల్లుల సంఘం బాధ్యులు పాల్గొన్నారు.

# కరీంనగర్‌నే రాష్ట్రానికి రెండో రాజధానిని చేయాలి

## - ప్రజామిత్ర రాష్ట్ర అధ్యక్షులు కొరివి వేణుగోపాల్

**సూర్య కరీంనగర్ టౌన్**



ఒకవేళ ప్రభుత్వం రాష్ట్రానికి రెండో రాజధానిని చేయాలనుకుంటే అది కరీంనగర్ జిల్లానే చేయాలని ప్రజా మిత్ర ప్రోగ్రెసివ్ డోమోక్రటిక్ ఫ్రంట్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కొరివి వేణుగోపాల్ అన్నారు.మంగళవారం స్థానిక ప్రెస్ భవన్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశం లో ఆయన మాట్లాడారు.రెండు రోజుల క్రితం వరంగల్ జిల్లాలో పర్యటించిన రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ వరంగల్ జిల్లాను రాష్ట్రానికి రెండో రాజధాని చేస్తామని చెప్పడం జరిగింది అన్నారు. ఒకవేళ అదే నిజమైతే కరీంనగర్ జిల్లాకే ఆ అర్హత ఉంద న్నారు. ఉత్తర తెలంగాణకే కరీంనగర్ కేంద్ర బిందువుగా ఉందన్నారు. మెదక్, నిజాంబాద్, అదిలాబాద్, వరంగల్ జిల్లాలు కరీంనగర్ చుట్టూ ఉన్నాయన్నారు. భౌగోళికంగా చూసిన ప్పటికీ రాష్ట్రానికి రెండో రాజధానికి కరీంనగర్ జిల్లా నే అనుకూలంగా ఉందన్నారు. వరంగల్ పక్కన ఒక ఖమ్మం మాత్రమే ఉందన్నారు. వరంగల్‌ను రెండో రాజధాని చేస్తామనడం సరికాదన్నారు. తెలంగాణ ఉద్యమానికి కేంద్ర బిందు కరీంనగర్ రే అన్నారు. ఇక్కడ అన్ని రకాల వసతులు ఉన్నాయన్నారు.ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో కరీంనగర్ జిల్లాకే అన్యాయం జరిగిందన్నారు.కరీంనగర్ జిల్లా నుండి నాలుగు ఐదు జిల్లాలకు పాలు, నీరు సరఫరా ఇక్కడి నుంచి వెళ్తుందన్నారు. రెండో రాజధాని అంశం పై రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్, కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్, మాజీమంత్రి, కరీంనగర్ ప్రస్తుత ఎమ్మెల్యే గంగుల కమలాకర్,ఎంపీ వినోద్ కుమార్, కరీంనగర్ మేయర్ సునీల్ రావు, మాజీ మేయర్ సర్దార్ రవీందర్ సింగ్ లు స్పందించాలనీ, విషయంపై అభిప్రాయాలు చెప్పాలని కోరారు. కరీంనగర్ ప్రజలు కూడా ఆలోచించాలన్నారు. తెలంగాణ వచ్చినంక కరీంనగర్‌కు స్మార్ట్ సిటీ మాత్రమే వచ్చింది అన్నారు. విశ్వవిద్యాలయాలు, పరిశ్రమలు ఒకటి కూడా కరీంనగర్ రాలేదన్నారు.రాజకీయ పార్టీ లు, బీసీ, ప్రజ సంఘాలు, నోరు విప్పి మాట్లా డాలి అన్నారు. రెండో రాజధాని అంశంపై ప్రజామిత్ర ప్రోగ్రాం ప్రోగ్రెసివ్ డెమొక్రటిక్ ఫ్రంట్ ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశంను త్వరలో ఏర్పాటు చేస్తానన్నారు. ఈ మీడియా సమావేశం లో బోయిన్పల్లి చంద్రయ్య, సిగిరి శ్రీధర్, నల్లల శ్రీనివాస్, ఉప్పులేటి లక్ష్మణ్, రవీందర్ యాదవ్, కొమురయ్య, చంద్రశేఖర్, రామ్ రెడ్డిలు పాల్గొన్నారు.

## రాహుల్ గాంధీపై కేటీఆర్ చేసిన వ్యాఖ్యలను ఖండించిన కాంగ్రెస్ మైనారిటీ సెల్

**సూర్య కరీంనగర్ టౌన్**



మాజీ మంత్రి బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడేంట్ కేటీఆర్ రాహుల్ గాంధీకి రాసిన బహిరంగ లేఖలో చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూ నగరంలోని సిటీ కాంగ్రెస్ పార్టీ ఆఫీసులో కాంగ్రెస్ మైనారిటీ సెల్ చైర్మన్ మొహమ్మద్ తాజోద్దీన్ కాంగ్రెస్ పార్టీ మైనారిటీ నేతలతో కలసి పత్రిక సమావేశం నిర్వహించడం జరిగింది.రాహుల్ గాంధీ తెలంగాణ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ నీ గెలిపించండ ఏ సమస్య ఉన్న నాకూ చెప్పండి పరిష్కరిస్త అన్నారు.కానీ ఆరు గారెంట్టిలలో ఏవి సక్రమంగా అమలు అవడం లేదు గ్యారంటీ అమలు చేసిన తర్వాతే తెలంగాణకు రాహుల్ గాంధీ రావాలని అంటున్న కేటీఆర్ మీ ప్రభుత్వం ఉన్నపుడు గడచిన పదేళ్లలో ఎన్ని వాగ్దానాలు చేశారు ఏమి అమలు చేసినారు చెప్పాలి అని అన్నారు. ఇకనైనా బిఆర్ఎస్ ,బిజెపి పార్టీ నేతలు ప్రజలను తప్పు దోవ పాటించడం మాని అన్నది ఉన్నటు లేనిది లేనట్టు మాట్లాడాలని నిందలు వెయ్యడం ఆపాలని కాంగ్రెస్ పార్టీ మైనారిటీ సెల్ పక్షాన హెచ్చరిస్తున్నమని అన్నారు. ఈ విలేకరుల సమా వేశంలో కాంగ్రెస్ మైనారిటీ నాయకులు నెహాల్ అహ్మద్ చాంద్ ఖాజా ఖాన్ జమిల్ హనీఫ్ అజీం షబానా మెరాజ్ ఇమ్రాన్ మసోమ్ ఖాన్ షాహెన్న బషీర్ అజ్మత్ ఖలీల్ జాఫర్ ఖలీద్ తది తరులు పాల్గొన్నారు.

## విద్యుత్తో శాఖ పొలం బాట

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



కరీంనగర్ డివిజన్ పరిధిలో గల బొమ్మకల్ సెక్షన్, గుంటూర్పల్లి గ్రామంలో మంగళవారం విద్యుత్ శాఖ వారు పొలంబాట కార్యక్రమం నిర్వహించారు. చైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్స్ TSNPDC వరంగల్ వరుణ్ రెడ్డి ఆదేశాల మేరకు ఈ పొలం బాట కార్యక్రమంగా చేపట్టడం జరిగింది. డీఈ రాజాం గుంటూ రు పల్లి గ్రామ ప్రజలతో ముఖా ముఖి చర్చించడం జరిగింది. ఆటోమేటిక్ స్టార్టర్ భిగించడం వల్ల నియంత్రికకు, మోటార్‌కు యే విధంగా నష్టం జరుగుతుందో వివరించారు. కెపాసిటర్ బ్యాంకు భిగించుకోవడం వల్ల జరిగే వచ్చే లాభాలు తెలియ చేశారు. తప్పనిసరిగా అన్ని మోటార్లకు బిగించు కావాల్సిందిగా తెలిపారు. రైతులు కరెంటుతో తీసుకోవలసిన జాగ్రత్తలు చెప్పారు.ఇతర సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమానికి రాజాం డివిజనల్ ఇంజనీర్ కరీంనగర్ టౌన్, రఘు అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్ కరీంనగర్ రూరల్, అనిల్ కుమార్ అసిస్టెంట్ ఇంజనీర్ బొమ్మ కల్, ఎండీ సత్తార్ SLI, శ్రీ కొండగట్టు LI, ఫారూక్ హుస్సేన్ LM, ఇతర సిబ్బంది,మాజీ వార్డ్ సభ్యులు సాయివేణి రవీందర్, రైతులు చిట్టి శ్రీనివాస్, సాయివేణి రాజు, కొమురయ్య , తంగెళ్ల లక్ష్మయ్య, సదానందం, శ్రీనివాస్, పిల్లి రమేష్, పుట్టపాక శ్రీధర్, తంగెళ్ల మల్లయ్య, నాయిని రాము, గడ్డి సంతోష్, అమ్ముల సాగర్ రైతులు, ఇతర గ్రామస్థులు పాలుగొన్నారు.

## వనపల్లి గ్రామంలో మీకోసం పోలీస్

**సూర్య వీర్నపల్లి**



వీర్నపల్లి మండలం వనపల్లి గ్రామంలో 'మీకోసం పోలీస్' కార్యక్రమాన్ని ఎస్ఐ ఎల్లా గౌడ్ నిర్వహించారు. గ్రామంలో ప్రతి ఒక్కరు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకొని ఎవరైనా అనుమానిత వ్యక్తులు వస్తే మాకు సమాచారం అందించాలని అన్నారు. ఎవరైనా అనుమానిత వ్యక్తులు ఫోన్ చేసి మీ వ్యక్తిగత సమాచారం అడిగితే తెలుపకూడదని అన్నారు. మండలంలో, గ్రామంలో గంజాయి సరఫరా చేసినా, సేవించినా శాఖ పరమైన చర్యలు తప్పవన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## మాలేగావ్ కు చెందిన మౌలానా ఉవేజ్ ఖాన్ ఆధ్యాత్మిక ప్రసంగం

**సూర్య కరీంనగర్ టౌన్**

నగరంలోని కారఖానగడ్డ హుస్సేనీపురలోని మస్జిదే మహ్ మూదీయాలో గురువారం రాత్రి మగ్రిబ్ నమాజ్ అనంతరం ఆధ్యాత్మిక సదస్సు జల్సా కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు మజ్లీస్ తహఫుజ్ ఖత్మే నబువ్వత్ రిలీజి యస్ ట్రస్ట్ ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు ముఫ్తి మహమ్మద్ ఖియాస్ మోహియోద్దీన్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. అలామతే ఖయా మత్ జుహూరే మెహ్ది, నూజూలే ఈసా, ఖురూజె దజ్జాల్, కబ్ కౌన్, కహా అనే అంశాలపై మహారాష్ట్రలోని మాలేగావ్ పట్టణానికి చెందిన మౌలానా ముఫ్తి ఉవేజ్ ఖాన్ ఆధ్యాత్మిక ప్రసంగం ఉంటుంద న్నారు. కావున కరీం నగర్ పట్టణానికి చెందిన ముస్లింలందరూ ఈ ఆధ్యాత్మిక జల్సా సదస్సులో అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## భూసేకరణ కోసం సహాయ, సహకారాలను అందించాలి

**- ఆర్జీ-3 జీఎం నరేంద్ర సుధాకర రావు**

**సూర్య, సెంటినరీ కాలనీ**



సింగరేణి సంస్థ ఆర్జీ-3 ఏరియా లోని వివిధ గనుల విస్తరణలో భాగంగా భూసేకరణ కోసం సహాయ సహకారాలను అందించాలని పెద్దపల్లి జిల్లా అదనపు కలెక్టర్ డి.వేణుని ఆర్జీ-3 జీఎం నరేంద్ర సుధాకరరావు కోరారు. పెద్దపల్లి జిల్లా అదనపు కలెక్టర్ గా పదవీ బాధ్యతలను స్వీకరించిన డి.వేణు ని మంగళవారం ఆర్జీ-3 ఏరియా జన రల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు మర్యాద పూర్వకంగా కలిసి వారికి పుష్పగుచ్ఛాన్ని అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సింగ రేణి సంస్థ రామగుండం-3 ఏరియా బొగ్గు ఉత్పత్తి, రవాణా వివరా లను వారికి తెలియజేసి, ఏరియాలోని వివిధ గనుల విస్తరణలో భాగంగా భూసే కరణ కోసం సహాయ, సహకారాలను అందించాలని వారిని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్టేట్స్ అధికారి కె.ఐలయ్య, అడిషనల్ మేనేజర్ కోల శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## మాడల్ స్కూల్ విద్యార్థులు రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు ఎంపిక

**సూర్య,వీర్నపల్లి**

వీర్నపల్లి మండలం మాడల్ స్కూల్ విద్యార్థులు రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనట్లు మంగళవారం ప్రిన్సుల్ డా. అశోక్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బి.అరుణ్ 10th క్లాస్ కబడ్డీ విభాగం, త్రిలోచన 8th క్లాస్ కబడ్డీ అండర్-14 విభాగంలో ఎంపికయ్యారు. చదువులో కూడా రాణించాలన్నారు. పిడి ప్రతాప్ కుమార్, సీనియర్ టీచర్స్ అనూష, సరిత జాయి విద్యార్థులను, ప్రత్యేకంగా పిడిని ఉపాధ్యాయులు అభినందించారు.

## పొగాకు వాడకం నివారణపై సాంస్కృతిక సారదుల కళా ప్రదర్శన

**సూర్య బోయినపల్లి**



కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ ఆధ్వర్యంలో బోయినిపల్లి మండ లం కొత్తపేట గ్రామంలో తెలంగా ణ సాంస్కృతిక సారథి పొత్తూరి రాజు కళా బృందం కళా ప్రదర్శన ఇచ్చారు.డ్రగ్స్,తంబాకు మత్తు పదార్థా లకు యువత బానిస కావద్దని,పొగాకు వాడకం వల్ల జీవితాలు పాడు అవుతాయని, అదేవిధంగా తెలంగాణ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ఆరు గ్యారంటీలను అర్హులైన ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని పాట, మాట ద్వారా చక్కని కళా ప్రదర్శన ఇచ్చారు. అదేవిధంగా గ్రామంలో ఉన్నటువంటి ప్రతి ఒక్కరు కూడా గ్రామపంచాయతీ సిబ్బందికి తడి పొడి చెత్తను వేరువేరు చేసి గ్రామపంచాయితీ సిబ్బందికి అందించాలని అదేవి ధంగా పరిసరాల పరిశుభ్రత సీజనల్ వ్యాధులపై చక్కని పాటలు పాడి ప్రజలను చైతన్య పరిచారు. అదేవిధంగా సీజనల్ వ్యాధులు పట్ల ప్రతి ఒక్కరు తగు జాగ్రత్తగా ఉండాలని, తగు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. స్వచ్ఛదనం పచ్చదనంపై గ్రామ ప్రజలకు పాటల ద్వారా అవగాహన కల్పిం చారు. ఈ కార్యక్రమంలో సాంస్కృతిక సారథి వేములవాడ టీం లీడర్ పొత్తూరి రాజు, కళాకారులు గడ్డం దేవయ్య, పూడూరు సంజీవ్,అంతర్పుల ఝాన్సీ, లావణ్య, కిన్నర,శ్రీలత,అనుముల శిరీష, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## సర్పంచ్‌ల పెండింగ్ బిల్లులు వెంటనే విడుదల చేయాలి

**- బీఎస్పీ వీర్నపల్లి మండల అధ్యక్షుడు గజ్జెల ప్రశాంత్**

**సూర్య వీర్నపల్లి**



సర్పంచ్‌ల పెండింగ్ బిల్లులు విడుదల చేయాలని వీర్నపల్లి మండల అధ్యక్షుడు గజ్జెల ప్రశాంత్ డిమాండ్ చేశారు. గజ్జెల ప్రశాంత్ మాట్లాడుతూ. ఏంతో కష్టాలకు ఓర్చి గ్రామ ప్రథమ పౌరులుగా, ప్రజా ప్రతినిధులుగా గ్రామాలకు సేవలందించినారు. అప్పులు చేసి బిల్లులు రాక మిత్తులు కట్టలేక ఆత్మహ త్యలు చేసుకున్న కూడా కనికరించని ప్రభుత్వాలను గద్దె దించాలని కోరా రు. గత ప్రభుత్వం కూడా కాలయాపన చేస్తూ వారిని ఇబ్బందులకు గురి చేసింది అన్నారు. భార్యల పుస్తెల తాడు, వాళ్ల భూములు కూడా అమ్ముకొ ని గ్రామ పరిరక్షణకు పాటు పడితే వారిని పట్టించుకున్న పాపాన పోలేద న్నారు. ప్రజలు గ్రామాలలో సమస్యలను సర్పంచ్‌లకు చెప్పుకుంటారు. కానీ ఇప్పుడు సర్పంచుల సమస్యలు వినే నాథుడే లేదన్నారు. అప్పుల,మిత్తులు ఎక్కువై సర్పంచ్ ల కుటుంబాలు రోడ్డున పడే అవకాశం ఉందన్నారు. కావునా వెంటనే అధికార కాంగ్రెస్ ప్రభుత్వం చొరవ తీసుకొని పెండింగ్ ఉన్న సర్పంచ్ ల బకాయిలు విడుదల చేయాలని కోరారు. ఈ కార్యక్ర మంలో గుమ్మడి గణేష్, లంక రాజయ్య, ఇసంపల్లి రాజయ్య పాల్గొన్నారు.

## సిరిసిల్ల సెస్‌కు 100 కోట్లకు పైగా నష్టం

**సూర్య గంభీరావుపేట**



తెలంగాణ రాష్ట్ర విద్యుత్ నియంత్రణ మండలి చైర్మన్ (టిజీఈఆర్ సి) డాక్టర్ జస్టిస్ దేవరాజ్ నాగార్జున్‌ను సోమ వారం హైదరాబాద్‌లోని విద్యుత్ భవన్ లో గంభీరావుపేట మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన శివసేన పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ గౌటే గణేష్, కిసాన్ సంగ్ జిల్లా అధ్యక్షులు ధ్యాప దేవయ్యలు కలిసి పుష్పగు చ్ఛం అందజేసి శాలువాతో సన్మానించారు. అక్టోబర్ 30వ తేదీన తెలం గాణ రాష్ట్ర విద్యుత్ నియంత్రణ మండలి చైర్మన్ (టిజీఈఆర్ సి) డాక్టర్ జస్టిస్ దేవరాజ్ నాగార్జున్ ను పదవి బాధ్యతలను స్వీకరించారు. ఈ సందర్భంగా డాక్టర్ గణేష్ గౌటే ధ్యాప దేవయ్య చైర్మన్ కు సిరిసిల్ల సెస్ గురించి వివరించారు.సిరిసిల్ల సెస్ సంస్థ లాభాల కంటే నష్టాల్లోనే ఉంద ని ఫిబ్రవరి 2వ తేదీ నాటికి 94 కోట్ల84 లక్షల 70 వేల 751 రూపా యల వరకు నష్టాల్లో ఉందని ప్రస్తుతం అది వంద కోట్ల నష్టానికి చేరు కుందని ఆందోళన వ్యక్తం చేశారు. వెంటనే సిరిసిల్ల సెస్ సంస్థను టి జి ఈ ఆర్ సి లో కలపాలని సెస్ పరిధిలోని రైతులను కాపాడాలని చైర్మన్‌ను విజ్ఞప్తి చేశారు. దానికి చైర్మన్ సానుకూలంగా స్పందించారని గౌటే గణేష్ తెలిపారు.

## నేటి నుండి సమగ్ర ఇంటింట కుటుంబ సర్వే

**సూర్య - కథలాపూర్**



నేటి నుండి ఇంటింట కుటుంబ సమగ్ర సర్వే నిర్వహిస్తున్నట్లు మంగళ వారం ఎంపిడిఓ శంకర్ తెలిపారు. బుధవారం నుండి ప్రతి ఇంటికీ 72 ప్రశ్నలతో కూడిన ఫార్మాట్ తో ఎన్యుమారేటర్ లు వచ్చి మీ కుటుంబం పూర్తి వివరాలు నమోదు చేసుకుంటారని చెప్పారు. వారు అడిగిన పట్టాదారు పాసు పుస్తకాలు, ఆదార్ కార్డులు, రేషన కార్డు నంబర్లు పత్రాలలో నమోదు చేయవలసి ఉంటుందని వారికి ప్రతి కుటుంబ సభ్యులు సహకరించాలని కోరారు.

# టిఎన్జీవోల్లో ఉద్యోగులందరూ విధిగా సభ్యత్వం నమోదు చేసుకోవాలి

## - టిఎన్జీవోల జిల్లా అధ్యక్షుడు దారం శ్రీనివాస్ రెడ్డి

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



టిఎన్జీవోల్లో ఉద్యోగులందరూ విధిగా సభ్యత్వం నమోదు చేసుకోవాలని టిఎన్జీవోల జిల్లా అధ్యక్షుడు దారం శ్రీనివాస్ రెడ్డి అన్నారు.మంగళవారం కరీంనగర్ కలెక్టరేట్ కార్యాలయం అదే విధంగా అర్బన్ తహశీల్దార్ ఆఫీస్ రూరల్ తహశీల్దార్ ఆఫీస్ రెవెన్యూ డివిజనల్ ఆఫీస్ లో డిస్టిక్ ఎద్యుకేషన్ ఆఫీస్ లో పనిచేసే మినిస్ట్రీయల్ ఉద్యోగులు సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా ఉద్యోగులందరూ టిఎన్జీవోల్లో సభ్యత్వ నమోదు చేసుకుంటూనే ఇటీవల ప్రభుత్వం ప్రకటించిన ఒక డి ఏ పట్ల అసంతృప్తిని ఆవేదన వ్యక్తం చేశారు .ఈ సందర్భంగా ఎంప్లాయిస్ చేసి చైర్మన్ టిఎన్జీవోల జిల్లా అధ్యక్షులు దారం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి నెల మొదటి తారీకున జీతాలు ఇస్తున్నందుకు ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాం సాధారణ బదిలీలు చేపట్టడం అదేవిధంగా ఉపాధ్యాయులకు పదోన్నతులు ఇవ్వడం ,ఉద్యోగుల అసంతృప్తిని గమనించిన ముఖ్యమంత్రి రాష్ట్ర జేఏసీ నేతలను చర్చలకు పిలిచి ప్రభుత్వ యొక్క ఆర్థిక స్థితిగతులను సమూలంగా వివరిస్తూ అందరికీ ఆర్థిక స్థితి గతులు మెరుగు పడగానే అన్ని డి ఏ లు ఇస్తామని తెలపడం పట్ల సంతోశం వ్యక్తం చేస్తున్నాం కానీ ఒక డిఎతో మా ఉద్యోగులు సంతృప్తిగా లేరని అదేవిధంగా మార్చి నాటికి ఒకటి ఇస్తామనడం జనవరి నాటికి మల్లి ఒక డి ఏ మాకు ఖాతాలోకి వస్తుంది మళ్ళీ నాలుగు డిఏలు పెండింగ్ ఉంటాయి పిఆర్సి పెండింగ్ లోనే ఉంటుంది .ఉద్యోగుల కంట్రీ భూషణ్ తో కూడిన ఎంప్లాయ్ హెల్త్ కార్డ్స్ (ఎంప్లాయిస్ హెల్త్ స్కీమ్) వెంటనే ఇప్పించాలి మా ఉద్యోగులు జిపిఎఫ్ లోన్లు పిల్లల పెండ్లి ల కోసం ఆరోగ్య అవసరాల కోసం పెట్టుకుంటే సమయానికి బిల్లులు రాక బిడ్డల పెండ్లిలు చేయలేక దావ కండ్ల లో బిల్లులు చెల్లించలేక గంపెడు దుఃఖంతో ఉన్నారు అని మాకు రావాల్సిన బిల్లులు మాకు వెంటనే ఇప్పించాలి అని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేస్తున్నాం అని అన్నారు.ట్రిబ్యూటర్ పెన్షన్ విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ విదానాన్ని పునరుద్ధరించే విధంగా చర్యలు తీసుకోవాలని వారు కోరారు. అదేవిధంగా ఈ –కుబేరు లాంటి ఆశాస్త్రీయమైనటువంటి విధానాన్ని రద్దుచేసి జిల్లా ట్రెజరీల స్థాయిలోనే చెల్లింపులు చెల్లించే పాత పద్ధతిని పునరుద్ధరించాలని వారు కోరారు. పదవి విరమణ పొందిన ప్రభుత్వ ఉద్యోగులు వారి రిటైర్మెంట్ బెనిఫిట్స్ రాక కన్నీటి పర్యంతం అవుతున్నారు. అదేవిధంగా పదవి విరమణకు దగ్గరలో ఉన్న ఉద్యోగులు కూడా భవిష్యత్తులో మా బిల్లులు వస్తాయా రావా అనే గందరగోళ పరిస్థితిలో ప్రభుత్వం పై వారికి విశ్వాసం సన్నగిల్లుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ప్రభుత్వం అధికారంలోకి రావడానికి సర్వశక్తుల కృషి చేశామని జీతమే జీవనాధారంగా భావించి జీవించే చిరుద్యోగులపై జాలీ దయ కరుణ చూపించాలని మిగిలిన డీఏలను జనవరి మార్చి నాటికి మొత్తం వచ్చే విధంగా చూసి వచ్చే కొత్త సంవత్సరంలో శాస్త్రీయ కోణంలో పెరిగిన ధరలకు అనుగుణంగా మెరుగైన పి ఆర్ సి ని ఇచ్చి వేతన జీవులలో వేతలు లేకుండా చూడాలనీ ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. మాకు రావాల్సిన జీతాలు కరువు బత్యంలు డి ఎ లు పెండింగ్ బిల్లులు జిపిఎఫ్ బిల్లులు రిటైర్మెంట్ బెనిఫిట్స్ కానుకలుగా రాస్తూ మమ్ములను అవమానపరుస్తూ చిన్నచూపు చూడొద్దని ఇవి రాజ్యాంగబద్ధంగా రావాల్సిన మా హక్కులని మేము దాచుకున్న మా డబ్బులు అని అన్నారు. ఉద్యోగులందరూ అసంతృప్తితో ఆవేదనతో ఉన్నారని ఈ ప్రజా ప్రభుత్వం రావడానికి మేము ఎంతో కృషి చేశారని ప్రభుత్వ ఉద్యోగులు కూడా ప్రజలలో భాగస్వాములేనని ఇటు ప్రభుత్వానికి అటు ప్రజలకు వారదులుగా పనిచేస్తూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను సమర్ధవంతంగా అమలు చేస్తున్న ప్రభుత్వ ఉద్యోగుల సంక్షేమాన్ని చూడవలసిన బాధ్యత ఈ ప్రభుత్వం పైన ఉంది అని వారన్నారు. ఈ కార్యక్రమంలో టి ఎన్జీవో జిల్లా అధ్యక్షులు దారం శ్రీనివాస్ రెడ్డి కార్యదర్శి సంఘం లక్ష్మణరావు రెవెన్యూ డివిజనల్ అధికారి కే మహేష్ కలెక్టరేట్ ఎవో సుధాకర్ తాసిల్దార్ రాజు నరేందర్ కేంద్ర సంఘం ఉపాధ్యక్షుడు నాగుల నరసింహ స్వామి టీజీవో నాయకులు మడిపల్లి కాళీ చరణ్ కోశాధికారి ముప్పిడి కిరణ్ కుమార్ రెడ్డి అర్బన్ అధ్యక్షులు సర్దార్ ఆర్మీ దర్ సింగ్ రూరల్ అధ్యక్షుడు రాజేష్ భరద్వాజ్ కార్యదర్శి నేరెళ్ల కిషన్ నాలుగో తరగతి ఉద్యోగుల అధ్యక్ష కార్యదర్శులు కోట రామస్వామి శంకర్ వాస్తవిక్ గౌడ్ కమరుద్దీన్ రాజు పత్తేం శ్రీనివాస్ భగవాన్ రెడ్డి మరియు వివిధ డిపార్ట్మెంట్ల అధ్యక్ష కార్యదర్శులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు చేయాలంటూ బిఆర్ఎస్ నాయకుల ధర్నా

**సూర్య గంగాధర**



ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించి కొనుగోలు జరప డంలో జాప్యం వల్ల రైతులు ఇబ్బందులు పెడుతున్నారు అంటూ బిఆర్ఎస్ మాజీ శాసన సభ్యులు సుంకె రవిశంకర్ నాయకులతో కలిసి మంగళవారం మధుర నగర్ చౌరస్తా వద్ద జగిత్యాల కరీంనగర్ ప్రధాన రహదారిపై ధర్నా నిర్వహించారు, రోడ్డుపై బైఠాయించి కాంగ్రెస్ కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చినప్పటి నుండి రైతు ల ఆత్మహత్యలు పెరిగాయని అన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వచ్చి దాదాపు నెల రోజులు కావస్తున్నా కొనుగోలు జరపకపోవడం రైతుల ను మోసం చేయడమేనని అన్నారు. వెంటనే ధాన్యం కొనుగోలు జరిపి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. పోలీసులు జోక్యం చేసుకొని బిఆర్ఎస్ నాయకులను అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

**సూర్య కోనరావుపేట**



కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కొలనూర్ సింగిల్ విండో వైస్ చైర్మన్ కాశవేణి మహేష్ అన్నారు. కోనరావుపేట మండలం సుద్దాల లో ప్యాక్స్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... గ్రామాలలో ఏర్పాటు చేస్తున్న దాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగ పరుచుకోవాలని కోరారు. రైతులు తాము పండించిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి మద్దతు ధర పొందాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ కచ్చకాయల ఎల్లయ్య, మాజీ సర్పంచ్, బాల్ రెడ్డి, ఉప్పుల గంగయ్య, మహేష్, అంజయ్య తదితరులు పాల్గొన్నారు

## జితేందర్ రెడ్డి సినిమా ప్రివ్యూ షోకు భారీ స్పందన

**సూర్య జగిత్యాల అర్బన్**



జగిత్యాల ప్రాంతానికి చెందిన ముదుగంటి జితేందర్ రెడ్డి జీవితం ఆధారంగా తెరకెక్కించిన జితేందర్ రెడ్డి సినిమా ప్రివ్యూ షో మంగళవారం జగిత్యాల పట్టణంలోని బాలాజీ థియేటర్లో ప్రదర్శించారు. ఈ సినిమాకు ప్రేక్షకుల నుండి భారీ స్పందన లభించింది. ఈ సినిమాను జితేందర్ రెడ్డి బాల్యమిత్రుడు అభిమానులు ఏబీవీపీ, బిజెపి, ఆర్ఎస్ఎస్, విశ్వహిందూ పరిషత్ కార్యకర్తలు తిలకించారు. 1980 దశకంలో తీవ్రవాదులను ఎదిరించి జాతీయవాదాన్ని బలంగా చాటిచెప్పి వారి చేతిలోనే అమరుడైన జితేందర్ రెడ్డి జీవితం ఆధారంగా ఈ సినిమాను ఆయన సోదరుడు ముదుగంటి రవీందర్ రెడ్డి నిర్మించారు. ఈనెల 8న విడుదల కానున్న ఈ సినిమా ప్రీ వ్యూ షో సందర్భంగా జగిత్యాల పట్టణంలో జితేందర్ రెడ్డి అభిమానులు, బిజెపి ఏబీవీపీ కార్యకర్తలు బాణాసంచా పేర్చుతూ మోటార్ సైకిల్ ర్యాలీ నిర్వహించారు. జగిత్యాల పట్టణంలో నిర్వహించిన ఈ ర్యాలీ సందర్భంగా పోలీసులు భారీ బందోబస్తును ఏర్పాటు చేశారు.

## ఈ.వి.ఎం గోదాంలను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

**సూర్య జగిత్యాల ప్రతినిధి:**




జిల్లా కేంద్రంలో ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్ లు నిల్వ ఉన్న గోదాములను జిల్లా కలెక్టర్ బి సత్య ప్రసాద్ తనిఖీ చేశారు. మంగళ వారం రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు స్థానిక ధరూర్ క్యాంపు లో ఏర్పాటు చేసిన ఈవియం గోదాంలను తనిఖీ చేసి అక్కడి పరిస్థితులను పరిశీలించారు.కలెక్టర్‌తో పాటు అదనపు కలెక్టర్ బి. ఎస్ లత తో కలిసి తనిఖీ నిర్వహించారు. కలెక్టర్ వెంట ఆర్డీఓ మధుసూదన్, , తహశిల్దార్, సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రాణదాత కటుకం గణేష్‌కు సన్మానం

**సూర్య కోరుట్ల టౌన్**



అంజలి మీడియా గ్రూప్,అందరి టీవీ పదవ వార్షికోత్సవం సందర్భాన్ని పురస్కరించుకొని జాతీయ సేవా రత్న-2024 అవార్డును అందుకున్న ప్రాణదాత కటుకం గణేష్ ను కోరుట్ల పద్మశాలి కులోన్నతి సంక్షేమ సంఘం అధ్యక్షుడు గుంటుక ప్రసాద్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం చేశారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోనే కాకుండా హైదరాబాద్ లాంటి పెద్ద పెద్ద నగరాలలో అవసరం ఉన్నవారికి రక్తాన్ని రక్తదాతలతో ఇప్పించిన గణేష్ ఎన్నో అవార్డులను తీసుకోవడమే కాకుండా జాతీయస్థాయి సేవారత్న అవార్డును అందుకొని కోరుట్ల పట్టణానికే కీర్తి ప్రతిష్టలు తెచ్చాడని పలువురు కొనియాడారు.అన్ని దానాలకన్నా రక్తదానం గొప్పదని,అత్యవసర సమయంలో ఒకరు రక్తదానం చేస్తే ముగ్గురిని కాపాడవచ్చునని,అదేవిధంగా అత్యవసర సమయంలో యువత ముందుండి ఎంతోమంది ప్రాణాలను కాపాడాలని వారు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు ఎంబేరి నాగభూషణం,జిందం లక్ష్మీనారాయణ,పద్మశాలి కులోన్నతి సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి బండ్ల రవికుమార్,సహాయ కార్యదర్శి కుమారస్వామి,కోశాధికారి అందే రాజ్ కుమార్,జిల్లా అధ్యక్షులు రుద్ర శ్రీనివాస్,పద్మశాలి నాయకులు గడ్డం మధు,జిల్లా ధనుంజయ్,ముల్క ప్రసాద్,చెన్న విశ్వనాథం,యువత అధ్యక్షులు జక్కుల ప్రవీణ్,వయో వృద్ధుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఎక్కల దేవి గంగాధర్,పద్మశాలి మహిళా విభాగం అధ్యక్షురాలు మచ్చ కవిత తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికే ప్రజా దర్బార్

### - మున్సిపల్ చైర్పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్

**సూర్య జగిత్యాల**



జగిత్యాల పట్టణ ప్రజల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ప్రతి మంగళవారం ప్రజా దర్బార్ కార్యక్రమమును పురపాలక సంఘ కార్యాలయంలో ఏర్పాటు చేయడం జరిగినదని మున్సిపల్ చైర్ పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ తెలిపారు. ముఖ్యముగా పట్టణ అత్యవసర పనులు అయిన త్రాగు నీరు, పారిశుద్యం, వీధి దీపాలు సమస్యలను వెనువెంటనే ప్రజలకు ఎలాంటి అసౌకర్యము కలగకుండా సత్వరమే పరిష్కరిస్తామని తెలిపారు.ఈ రోజు ఏర్పాటు చేసిన కార్యక్రమములో 7 వినతులు స్వీకరించడం జరిగినదని, వీటిని సత్వరమే పరిష్కరించుటకు సంబందిత అధికారులకు ఆదేశములు జారీ చేయడం జరిగినదని తెలిపారు. ఈ కార్యక్రమములో మున్సిపల్ కమిషనర్ చిరంజీవి, మేనేజర్ సాగర్, అధికారులు సిబ్బంది పాల్గొనారు.

## బీసీ రిజర్వేషన్లపై డెడికేటెడ్ కమిషన్ ఏర్పాటు చేయడం అభినందనీయం

### -టిపిసిసి లీగల్ సెల్ రాష్ట్ర కన్వీనర్ శేర్ నర్సారెడ్డి

**సూర్య- కోరుట్ల4**



స్థానిక సంస్థల్లో బిసి రిజర్వేషన్లను నిర్దేశించేందుకు రాష్ట్ర ప్రభుత్వం డెడికేటెడ్ (ప్రత్యేక) కమిషన్ ను ఏర్పాటు చేయడం అభినందనీయమనీ టిపిసిసి రాష్ట్ర కార్యదర్శి, లీగల్ సెల్ రాష్ట్ర కన్వీనర్ శేర్ నర్సారెడ్డి పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర హైకోర్టు తీర్పుకు కట్టుబడి అనుగుణంగా సామాజికంగా, ఆర్థికపరంగా వెనుకబాటుతనానికి గురవుతున్న బలహీనవర్గాలకు రాజ్యాంగబద్ధంగా రాష్ట్ర ప్రభుత్వం డెడికేటెడ్ కమిషన్ ను ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించడం గొప్ప చారిత్రాత్మక నిర్ణయమన్నారు. తెలంగాణ రాష్ట్రంలో వెనుకబడిన వర్గాల ఆర్థిక, సామాజిక, విద్య, ఉపాధి, రాజకీయ వివరాల సేకరణలో ఏలాంటి న్యాయపరమైన వివాదాలకు తావు ఉండకూడదనే ఉద్దేశ్యంతో ఏలాంటి భేషజాలకు పోకుండా హైకోర్టు సూచనల మేరకు సిఎం రేవంత్ రెడ్డి బీసీ రిజర్వేషన్లపై డెడికేటెడ్ కమిషన్ ను ఏర్పాటు చేయడంతో కాంగ్రెస్ పార్టీ నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వానికి బీసీలపై ఉన్న చిత్తశుద్ధిని తెలియజేస్తోందనీ శేర్ నర్సారెడ్డి పేర్కొన్నారు.

## శునకాలతో భయపడుతున్న గ్రామ ప్రజలు

**సూర్య తిమ్మాపూర్**



కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం మహాత్మనగర్ గ్రామంలో ప్రజలు రోడ్డుపై తిరగాలంటే భయభ్రాం తులకు గురవుతున్నారు. మహాత్మానగర్ గ్రామ అధికారులు సమస్యను పరిష్క రించాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

# 4 డి ఎ లు విడుదల చేసి, పి ఆర్ సి ని ప్రకటించాలి



**సూర్య బోయినపల్లి**

పెండింగ్ సమస్యల తక్షణ పరిష్కరం కోసం సిరిసిల్ల కలెక్టరెట్ వద్ద ధర్నా చేపట్టారు. టిపియూఎస్ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు గసికంటి శ్రీనివాస్ మాట్లాడుతూ ఎన్నో ఆశలతో కొలువుదీరిన కొత్త ప్రభుత్వం ద్వారా వారి మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగానే డిఏ, పి ఆర్ సి, పెండింగ్ బిల్లులు పరిష్కారం అవుతాయని, ఉపాధ్యాయులు పది నెలలకు పైగా ఎదురు చూస్తునే ఉన్నారు. గత ప్రభుత్వం చేసిన గాయాలను మాన్పించేలా నేటి ప్రభుత్వమైనా ధర్మబద్ధంగా వ్యవహరిస్తుందని ఉపాధ్యాయులు భావించారు. దశాబ్దాల కాలంగా ఒకటవ తేదీన జీతాల చెల్లింపు ఆనవాయితీని కొనసాగించడమే పెద్ద బహుమతి అన్నట్లుగా ప్రభుత్వం గొప్పలు చెప్పుకోవడం గమనించాల్సిన విషయం. ఇచ్చిన కనీస హామీలను నెరవేర్చాల్సిన బాధ్యతను మరిచి డిఏలు, అన్ని పెండింగ్‌లో పెట్టి ఒక డి ఎ ని మాత్రమే ప్రకటించి బకాయిలు 17 విడుతల్లో ఇస్తాం అని చెప్పటం జరిగింది. ఉపాధ్యాయులు ఉద్యోగులు వారి ఖాతాల నుండి రావలసిన జిపిఎఫ్‌లు, మెడికల్ బిల్లులు, సరెండర్ బిల్లులు, పదవీ విరమణ పొందిన ఉద్యోగుల పెన్షన్ బిల్లులు, జీతాలకు సంబంధించిన సప్లమెంటరీ బిల్లులు, మొదలైన ఏరియర్స్ బిల్లులు ఈ కుబేర్ ద్వారా రావలసిన అనేక పెండింగ్ బిల్లులు పేరుకుపోయి ఉండి, అకౌంట్ లో జమకాక పోవడం పట్ల ఉపాధ్యాయులు వారి కుటుంబాలు తమ అవసరాల సర్దుబాటుకై ఇబ్బంది పడుతున్నారు. పీఆర్సీ నివేదికను తెప్పించుకోవడం పట్ల తాత్సారం ప్రదర్శిస్తూ జాప్యం చేయడాన్ని తపస్ తీవ్రంగా ఖండిస్తుంది. ధర్మబద్ధంగా ఉపాధ్యాయులకు రావలసిన ఆర్థిక చెల్లింపులను వెంటనే చెల్లించాలని ప్రభుత్వానికి ఎన్నోసార్లు నివేదన చేసినప్పటికీ కనీస స్పందన లేకపోవడంతో తపస్ పాఠశాల స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు మన సమస్యల పరిష్కారం కోసం ప్రతి ఉపాధ్యాయు డినీ కదిలించే కార్యక్ర మాన్ని చేపట్టింది. ఇప్ప టికే పాఠశాల స్థాయి నల్ల బ్యాడ్జీలతో నిరసన, అన్ని మండలాల తహసీల్దార్‌కి వినతిపత్రం ఇవ్వటం జరిగింది. నేడు జిల్లా స్థాయిలో కలెక్టరెట్ ముందు ధర్నా నిర్వహించి జిల్లా కలెక్టర్‌కి వినతిపత్రం ఇవ్వటం జరిగింది. ఈ కార్యక్రమం లో జిల్లా అధ్యక్షులు గసికంటి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి లెంకల జయకృష్ణ, రాష్ట్ర కార్యదర్శిలు జగన్ మోహన్, కటకం శ్రీనివాస్, జిల్లా మండల బాధ్యులు రవి, శ్రీనివాస్, తిరుపతి, రమేష్, అంజన్న, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 19, 20 తేదీల్లో జరిగే సిపిఎం జిల్లా మహాసభలను జయప్రదం చేయండి

**- కరపత్రం ఆవిష్కరణ**
**- సిపిఎం జిల్లా కార్యదర్శి ముశం రమేష్ పిలుపు**

**సూర్య, ఇల్లంతకుంట**

నవంబర్ 19, 20 తేదీలలో నిర్వహించబోయే సిపిఎం పార్టీ మహాసభలను విజయవంతం చేయాలని సి పి ఎం జిల్లా కార్యదర్శి ముశం రమేష్ పిలుపునిచ్చారు. మంగళవారం మండల కేంద్రంలోని డా. అంబేద్కర్ విగ్రహ ఆవరణలో జిల్లా మహా సభల కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి ముశం రమేష్ మాట్లాడుతూ రాజన్న సిరిసిల్ల జిల్లాలో భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు సిపిఎం ఆధ్వర్యంలో కార్మిక, కర్షక, బడుగు బలహీన వర్గాల ప్రజల సమస్యలపై నిరంతరం పోరాడుతుందన్నారు. సిపిఎం పార్టీ జిల్లా మహాసభలు నవంబర్ 19, 20 తేదీలలో సిరిసిల్ల పట్టణం బి.వై. నగర్ లోని షాదీ ఖానా ఫంక్షన్ హాల్ రెండు రోజులపాటు ఘనంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో జిల్లాలో ఇల్లు లేని నిరుపేదల కోసం డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వాలని ధర్నాలు, రాస్తారోకో, పాదయాత్రలు చేశాం అన్నారు. రైతులకు పండించిన పంటకు మద్దతు ధర అందించాలని కందికట్కూర్, రామోజీపేట దళితులపై దాడుల విషయంలో కానీ మహిళలపై జరుగుతున్న దౌర్జన్యాలకు వ్యతిరేకంగా పవర్లూమ్, బీడి, హమాలి, ఆశా, అంగన్వాడి, గ్రామపంచాయతీ, మున్సిపల్, మధ్యాహ్నం భోజనం, షాప్ అండ్ గుమస్తా, ఉపాధి హామీ కార్మికుల, నిరుద్యోగుల, యువకుల సమస్యలపై అనేక పోరాటాలు నిర్వహిస్తుందని సిపిఎం నిర్వహిస్తున్న పోరాటాల ఫలితంగా ప్రభుత్వం చాలా సమస్యలు పరిష్కరించడం జరిగిందన్నారు. ఈ కార్ర్యమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి గన్నరం నర్సయ్య, సీపీఎం జిల్లా నాయకులు సావన పెల్లి రాములు, సామ నరసింహ రెడ్డి, మంద అనిల్ కుమార్ మండల నాయకులు ప్రభాకర్, బొల్లవేని రవి, చింటు, మంద వంశి, హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి సభ్యత్వ నమోదు స్పెషల్ డ్రైవ్

**సూర్య-గోదావరిఖని**



తెలంగాణ రాష్ట్రంలో భారతీయ జనతా పార్టీని బలోపేతం చేసే దిశగా సాగుతున్న సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా మంగళవారం పట్టణంలోని లక్ష్మీనగర్, తిరుమల్ నగర్ లో స్పెషల్ డ్రైవ్ ను భారతీయ జనతా పార్టీ పెద్దపల్లి పార్లమెంట్ కో-కన్వీనర్ గుండబోయిన లక్ష్మణ్ యాదవ్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ మహిళా మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు సోమారపు లావణ్య అరుణ్ కుమార్, పార్టీ సీనియర్ నాయకులు పెద్దపల్లి రవీందర్ పాల్గొని స్థానిక ప్రజలకు, పలువురు వ్యాపారస్తులకు పార్టీ సభ్యత్వం కల్పించారు. దాదా పుగా 20 మంది ముఖ్య కార్యకర్తలు ఒక్కొక్కరు 100 చొప్పున దాదాపుగా 2000 సభ్యత్వాన్ని ఒక రోజే పూర్తి చేశారు. ఇంకా ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు మహావాది రామన్న, యువ రాష్ట్ర నాయకులు సోమారపు అరుణ్ కుమార్, మాజీ కార్పొరేషన్ ఉపాధ్య క్షులు జనగామ సాగర్, జనగామ శివరామకృష్ణ, కాదాసీ శంకర్, దళిత మోర్చ మాజీ అధ్యక్షులు దెబ్బట కమలాకర్, సీనియర్ నాయకులు సప్ప నాగరాజు, గోశిక రమేష్, పుల్లూరి మహేందర్, గుండబోయిన గట్టయ్య, సాగి కిషన్ రావు, రాజేందర్ తదితరులతో పాటు ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన మంథని గురుకుల విద్యార్థులు

**సూర్య మంథని**



మంథని గురుకుల పాఠశాల విద్యార్థులు అసాధారమైన ప్రతిభ కనబరుస్తూ రాష్ట్రస్థాయి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ పోటీలకు ఎంపికయ్యారు. ఇటీవల కాలంలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ నిర్వహిస్తున్న క్రీడా పోటీలలో మంథని పట్టణానికి చెందిన తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల/ కళాశాల (బాలురు) అత్యున్నత ప్రతిభ కనబరుస్తూ బహుమతులు కైవసం చేసుకోవడమే కాకుండా రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. మంగళవారం వీరిని ప్రిన్సిపల్ శ్రీనాథ్ ప్రత్యేకంగా అభినందించి, బహుమతులను అందజేశారు. అండర్-19 కబడ్డీలో ఇంటర్మీడియట్ ఎంపీసీ ద్వితీయ సంవత్సరం చదువుతున్న అభిరామ్, పదో తరగతి చదువుతున్న కార్తీక్, ఇంటర్మీడియట్ ఎంపీసీ మొదటి సంవత్సరం చదువుతున్న వరుణ్, అండర్ 14 ఖో ఖో విభాగంలో ఎనిమిదో తరగతి చదువుతున్న శివ కిషోర్, శివ చరణ్ తేజ, అథ్లెటిక్స్ విభాగంలో ఇంటర్మీడియట్ బైపిసి మొదటి సంవత్సరం చదువుతున్న సాత్విక్ విద్యార్థులు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. అదేవిధంగా జిల్లా స్థాయిలో ఖో ఖో విభాగంలో పాఠశాల ప్రథమ బహుమతి కైవసం చేసుకుంది. రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులను, బహుమతులు సాధించిన విద్యార్థులను, పిడి రమేష్, పిఈటి పుష్పలతలను ప్రిన్సిపాల్ శ్రీనాథ్ అభినందించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ శ్రీనాథ్ మాట్లాడుతూ క్రీడలతో పాటు విద్యలో కూడా విద్యార్థులు రాణించాలని సూచించారు. జాతీయస్థాయిలో క్రీడా పోటీల్లో ప్రతిభ కనబరిస్తే ఉద్యోగ అవకాశాల్లో రిజర్వేషన్ ఉంటుందని ఆయన వివరించారు. క్రీడల వల్ల మానసిక ఆనందం కలుగుతుందని, ప్రతి ఒక్క విద్యార్థి జీవితంలో ఏదో ఒక క్రీడలో ఆరితేరాలని ఆయన ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కళాశాల,పాఠశాల బోధన, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు

## టవర్ ఎక్కి యువకుడు హల్చల్

**సూర్య-పెద్దపల్లి రూరల్**



మండలం రాఘవపూర్ గ్రామంలోలో టవర్ ఎక్కి యువకుడు హల్చల్ చేశాడు. గ్రామస్థులు తెలిపిన వివరాల మేరకు ఎంజాల రాకేష్ మూడు రోజుల క్రితం ఇంటి నుండి వెళ్లి పోయాడు. మానసికంగా తనకు తాను మాట్లాడుకుంటు తిరుగుతూ సుల్తానాబాద్ వద్ద కూడా టవర్ ఎక్కి హల్చల్ చేశాడు. పోలీసులు అదుపులోకి తీసుకుని ఇంటి వద్ద దింపి వెళ్లారు. మంగళవారం సాయంత్రం రాఘవపూర్ గుట్ట వద్ద టవర్ ఎక్కి పోలీసులు, కుటుంబ సభ్యులు ఎంత చెప్పిన రాత్రి వరకు కూడా దిగలేదు. సంఘటన స్థల%శీ% కు సిఐ ప్రవీణ్ కుమార్, ఎస్సై స్వామి లు వచ్చి దింపేందుకు ప్రయత్నాలు ముమ్మరం చేశారు. ఎందుకు టవర్ పై కూర్చున్నాడు అనేది ఇంకా పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## సర్టిఫికెట్లలో పేరు మార్పునకు సర్కారు అంగీకారం

**సూర్య జగిత్యాల**



చిన్న వయసులో పెట్టిన పేర్లు ఆధునికంగా లేవని భావించి గెజిట్ నోటిఫికేషన్ ద్వారా పేరు మార్చుకున్న వారికి హైకోర్టులో ఊరట లభించిందని తెలంగాణ అల్ సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి, న్యాయవాది హరి ఆశోక్ కుమార్ తెలిపారు. మార్చుకున్న పేర్లతో కొత్తగా ధ్రువపత్రాలు జారీ చేసేందుకు ప్రభుత్వం అంగీకరించిందన్నారు. పేర్లు మార్చుకున్నప్పటికీ ఎస్.ఎస్.సీ, ఇంటర్మీడియట్ సర్టిఫికెట్లలో పాత పేర్లు మార్చి కొత్త పేర్లు మార్చి కొత్తగా సర్టిఫికెట్లు జారీ చేయడాన్ని నిషేధిస్తూ జారీ అయిన జీ ఓ.నెంబర్.1263 ని సవాలు చేస్తూ వి.మధుసూదన్ రెడ్డి హైకోర్టులో పిటిషన్ వేస్తూ ఆ జీవో లోని సెక్షన్ (సి)రూల్1,2,3 లను కొట్టేయాలని కోరారు.దీనిపై చీఫ్ జస్టిస్ ఆలోక్ ఆరాధే,జస్టీస్ జే.శ్రీనివాస్ రావుల ధర్మాసనం విచారణ చేపట్టింది.చట్టబద్ధంగా పేరు మార్చుకున్న తర్వాత కొత్త సర్టిఫికెట్లు జారీ చేయడానికి ఇబ్బంది ఏమిటని రాష్ట్ర ప్రభుత్వంను హైకోర్టు ప్రశ్నించింది.ఈ సందర్భంగా 'జిగ్యా యాదవ్ వర్సెస్ సెంట్రల్ బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ కేసులో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు ఉదాహరించింది. రాష్ట్ర ప్రభుత్వ న్యాయవాది ఎస్.రాహుల్ రెడ్డి సమాధానం ఇస్తూ సుప్రీంకోర్టు తీర్పునకు కట్టుబడి ఉంటామని తెలిపారు.నిబంధనల ప్రకారం పాత పేరు మార్చి కొత్త సర్టిఫికెట్లు అందజేస్తామని హైకోర్టుకు నివేదించారని పాత పేరు మార్చుకున్న వారి సమాచారం కోసం హరి ఆశోక్ కుమార్ వివరించారు.

## కొత్తపల్లి మాజీ వైస్ ఎంపీపీ భూక్య తిరుపతి నాయక్

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు అనేక మోసపూరిత హామీలు ఇచ్చి అధికారంలో వచ్చిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఆర్ గ్యారంటీలను పక్కనపెట్టి చర్యలకు పాల్పడుతూ తమ స్వలాభం కోసం పనిచేస్తున్నారని ప్రభుత్వ పాలన పూర్తిగా అస్తవ్యస్తంగా కొనసాగుతుందని ప్రజలను గాలి వదిలేసి ప్రజలను పట్టించుకోకుండా పరిపాలన కొనసాగిస్తున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలపై కాంగ్రెస్ పార్టీ అధినేత అయిన మీరు తెలంగాణలో అడుగుపెట్టే ముందు మీరిచ్చిన ఆరు హామీలను ఎందుకు అమలు చేయడం లేదు స్పష్టం చేసి తెలంగాణకు రావాలని అది కాకుండా మీరు తెలంగాణకు వచ్చి పోతే రానున్న రోజుల్లో మీ పార్టీకి మీకు తెలంగాణ ప్రజలు నామా రూపం లేకుండా చేస్తారని కొత్తపెల్లి మండల మాజీ వైస్ ఎంపీపీ భూక్యా తిరుపతి నాయక్ హెచ్చరించారు. మీకు చిత్తశుద్ధి ఉంటే మీరిచ్చిన 6 గ్యారంటీలను అమలు చేయాలని అప్పుడు ప్రజలు విశ్వసిస్తారు. అది చేయకుండా కాలయాపన చేస్తూ 10 నెలలోనే ప్రజల విశ్వాసాన్ని కోల్పోయిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం రానున్న రోజుల్లో తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ నామరూపం లేకుండా భూస్థాపితం అవుతుందని కొత్తపెల్లి మాజీ వైస్ఎంపీపీ తిరుపతి నాయక్ ప్రకటనలో హెచ్చరించారు .

## పద్మశాలి కుల బాంధవులకు ఘన సన్మానం

**సూర్య- కోరుట్ల**



పద్మశాలి కులోన్నతి సంక్షేమ సంఘం,యువత ఆధ్వర్యంలో తెలంగాణ చేనేత ఐక్యవేదిక రాష్ట్ర కమిటీ ఉపాధ్యక్షులుగా నియమితులైన వాసం భూమానందం, తెలంగాణ చేనేత ఐక్యవేదిక మహిళా విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షురాలుగా నియమితులైన జిల్లా దీపారాణి, కాకతీయ మహానంది "జాతీయ సేవారత్న 2024" అవార్డు పొందిన కటుకం గణేష్ లను సన్మానించారు. ఇట్టి కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్లు ఎంబేరి నాగభూషణం, జిందం లక్ష్మీనారాయణ, జిల్లా నాయకులు రుద్ర శ్రీనివాస్, జిల్లా ధనుంజయ్, గడ్డం మధు, చెన్న విశ్వనాథం, రుద్ర సుధాకర్, ముల్క ప్రసాద్, సంఘ అధ్యక్షులు గుంటుక ప్రసాద్, ప్రధాన కార్యదర్శి బండ్ల రవికుమార్, కోశాధికారి అందే రాజ్ కుమార్, సహాయ కార్యదర్శి గోసికొండ కుమారస్వామి, కార్యవర్గ సభ్యులు ఎక్కలదేవి రాంచందర్, అంగరి రామకృష్ణ, యువత అధ్యక్షులు జక్కుల ప్రవీణ్ కుమార్, వయోవృద్ధుల సంఘం అధ్యక్షులు ఎక్కలదేవి గంగాధర్, గాజెంగి లక్ష్మీపతి, రాడం అశోక్, కటుకం రమేష్, అందే వెంకట్రాజం, అందే పురుషోత్తం, మహిళా విభాగం కన్వీనర్ మచ్చ కవిత, కటుకం లలిత తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణిలో 'నలజాల' సేవలు గణనీయం

## -పదోన్నతిపై వెళుతున్న ప్రాజెక్ట్ అధికారికి ఆత్మీయ సన్మానం -జీఎం నరేంద్ర సుధాకర్ రావు

**సూర్య, సెంటినరీ కాలనీ**

సింగరేణి సంస్థలో జీఎం ఎస్టేట్ గా పదోన్నతి పొందిన నలజాల రాధాకృష్ణ సేవలు ఘనసీయమని ఆర్జీ-3 జీఎం నరేంద్ర సుధాకర్ రావు అన్నారు. మంగళవారం సెంటినరీ కాలనీ జీఎం కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఆత్మీయ వీడ్కోలు కార్యక్రమంలో జీఎం సుధాకర్ రావు పాల్గొని ఆయన సేవలను కొనియాడారు. రామగుండం-3 ఏరియాలోని ఓసీపీ-1 ఉపరితల గని ప్రాజెక్ట్ అధికారిగా విధులు నిర్వహిస్తూ, కార్పొరేట్ ఎస్టేట్స్ విభాగం జనరల్ మేనేజర్ గా పదోన్నతి పొందిన నలజాల రాధాకృష్ణ ఓసీపీ-1 ప్రాజెక్టును అన్ని రంగాల్లో ముందు ఉంచాలని ఆయన అన్నారు. ఉపరితల





గని ప్రాజెక్ట్ అధికారిగా విధేయతతో, అంకిత భావంతో వారి అందించిన సేవలు ప్రశంసనీయమన్నారు. ఈ గనికి నిర్దేశించిన లక్ష్యాలను భద్రత తో సాధించడం, ఇటీవల జాతీయ స్థాయి ఫైవ్ స్టార్ రేటింగ్ పురస్కారం అందుకోవడంలో ప్రాజెక్ట్ అధికారిగా వారి పాత్ర కీలకమన్నారు. కార్పొరేట్ ఎస్టేట్స్ విభాగం జనరల్ మేనేజర్ గా పదోన్నతి పొందినందుకు గాను వారికి అభినందనలు, శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఇంజనీర్ వై.వి.శేఖర్ బాబు, ఏజీఎం పోకూరి.శ్రీనివాసులు, డీజీఎంలు కాలేపు.చంద్రశేఖర్, కాశీ విశ్వేశ్వర రావు, బి.రాజేంద్ర కుమార్, పి.రాజారెడ్డి, ఏరియా సర్వే అధికారి డి.జనార్ధనరెడ్డి, పర్సనల్ విభాగాధిపతి బి.సుదర్శనం, ఎస్టేట్స్ అధికారి కలవేన.ఐలయ్య, అధికారులు ధూప్ సింగ్, నాగేశ్వరరావు, ఉదయ్ హరిజన్, ఉదయ్ భాస్కర్, చంద్రశేఖర్, డాక్టర్ వర్ధినేని కళ్యాణ్ చక్రవర్తి,షబ్బీరుద్దీన్, రాజేశ్వరి, కళ్యాణ్, గుర్రం శ్రీహరి, ఇతర అధికారులు పాల్గొన్నారు.



# మట్టి తవ్వకాలపై అధికారుల విచారణ

**సూర్య, హుజురాబాద్**

హుజురాబాద్ మండలం రంగాపూర్, సిర్సపల్లి శివారులోని పాండవుల గుట్ట సమీపంలో అసైన్డ్ భూమిలో అక్రమంగా కొంత మంది మట్టి తవ్వకాలు జరుపుతున్నారనే ఫిర్యాదుపై అధికారులు మంగళవారం విచారణ జరిపారు. ఈ విచారణలో హుజురాబాద్ ఆర్డీవో రమేష్ బాబు, డిపార్ట్ మెంట్ ఆఫ్ మైనింగ్, జియాలజీ అసిస్టెంట్ డైరెక్టర్ ఎన్. రామాచారి ఆధ్వర్యంలో అధికారులు పాండవుల గుట్ట సమీపంలో నిర్వహిస్తున్న క్రషర్లు, క్వారీలను పూర్తిగా అధికారులు పరిశీలించారు. రెండు క్రషర్ల కంపెనీలను డీఫాల్టర్లుగా గుర్తించారు. ఆయా క్రషర్ల ఫ్యూజులు తొలిగించి, విద్యుత్ కనెక్షన్లు తొలగించేందుకు, తదుపరి చర్యలకు విద్యుత్ శాఖ అధికారులకు సిఫార్సు చేశారు. అనుమతి లేకుండా జరిపిన మట్టి తవ్వకాల పై డిబిఎల్ కంపెనీ ఇది వరకే 1.35 కోట్ల రూపాయలు ఫైన్ విధించినట్టు అధికారులు తెలిపారు. డిబిఎల్ కంపెనీ పరిధిలో మట్టి మాఫియా రాత్రివేళ అనధికారికంగా మట్టి సరఫరా జరపకుండా ఉండేందుకు వాహనాలు రాకుండా డిబిఎల్ పరిధిలో చెక్ పోస్ట్, క్వారీ వద్ద కాంపౌండ్ వాల్ నిర్మించి, జాగ్రత్త చర్యలు తీసుకోవాలని సూచించారు. వాహనాలను గుర్తించి పోలీసులకు, అధికారులకు సమాచారం అందించాలని వారు సూచించారు. మరోసారి ఇలాంటి సంఘటనలు జరగకుండా చూసుకోవాలని డిబిఎల్ కంపెనీ సిబ్బందిని హెచ్చరించారు. అలాగే ఈటీఎస్ సర్వే చేయాలని సిబ్బందిని ఆదేశించారు. మట్టి తవ్వకాలకు గురైన రైతులు అందుబాటులో లేకపోవడంతో పూర్తి విచారణ జరపకుండానే అధికారులు వెనుదిరిగారు. బాధితులంతా వస్తే విచారణ జరిపి, న్యాయం చేస్తామని ఫిర్యాదుదారులు కోడూరి సమ్మయ్య, మాజీ సర్పంచ్ అరెపెల్లి ఎల్లయ్య, కండె తిరుపతి కి అధికారులు హామీ ఇచ్చారు.

# అగ్ని ప్రమాదాల పై అవగాహన

**సూర్య, చొప్పదండి**

ఫైర్ స్టేషన్ చొప్పదండి ఆధ్వర్యంలో కృష్ణవేణి టాలెంట్ స్కూల్ చొప్పదండి లో పిల్లలకు అగ్ని ప్రమాదాలు పై అవగాహన కల్పించారు.ఇంచార్జి ఫైర్ ఆఫీసర్ ఎం. కిషన్ అగ్ని ప్రమాదాలు సంబవించినప్పుడు ఎలా స్పందించాలి,ఎక్సటింగ్విషర్స్ ను ఎలా వాడాలి, గ్యాస్ ఫైర్లను ఎలా అరికట్టాలి అన్నదానిపై పిల్లలకు అవగాహన కల్పిస్తూ వారిచే డెమో చేయించారు.ఈ కార్యక్రమం లో ఫైర్ సిబ్బంది, స్కూల్ ప్రిన్సిపల్, టీచర్స్ పాల్గొన్నారు.





# ఆలయాల అభివృద్ధికి కృషి.

## - కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్

**సూర్య కోనరావుపేట**

ఆలయాల అభివృద్ధికి కృషి చేస్తానని కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ అన్నారు. కోనరావుపేట మండలంలోని మామిడిపల్లి సీతా రామస్వామి ఆలయాన్ని మంగళవారం సందర్శించి ప్రత్యేకపూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా బండి సంజయ్ కు ఘనంగా స్వాగతం పలికారు. ఆలయంలో వారిని సన్మానించి స్వామివారి ప్రసాదాన్ని అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పురాతనమైన మామిడిపల్లి ఆలయం అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. పురాతనమైన దేవాలయాలు ముఖ్యమైనవి వాటి అభివృద్ధి చేసుకోవడం అవసరమని అన్నారు అనంతరం కోనరావుపేట మండల కేంద్రంలో మాట్లాడుతూ.. కార్యకర్తలకు అండగా ఉంటానని అన్నారు. మల్కపేట గ్రామంలోని మున్నూరు కాపు సంఘ భవనంలో ఆయనను సన్మానించారు అనంతరం సంఘ భవనానికి నిధులు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. ధర్మారంలో గ్రామస్తులు గ్రామ అభివృద్ధికి నిధులు అందించాలని కోరగా నిధులు అందజేస్తానని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో వేములవాడ నియోజకవర్గ బిజెపి ఇంచార్జి డా.చేన్నమనేని వికాస్ రావు, బిజెపి జిల్లా అధ్యక్షులు ప్రతాప రామకృష్ణ , సెస్ మాజీ చైర్మన్ అల్లాడి రమేష్,, భాజపా రాష్ట్ర నాయకులు గోపాడీ సురేందర్ రావు,బిజెపి మండల అధ్యక్షుడు గొట్టే రామచంద్రం, మాజీ జెడ్పిటిసి పల్లం అన్నపూర్ణ, బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షుడు మిర్యాల్ కార్ బాలాజీ, మాజీ సర్పంచ్ జవ్వాజి తిరుపతి గౌడ్,నాయకులు మోతే గంగారెడ్డి, జింక వెంకటి, శ్రీనివాస్ రెడ్డి, దిలీప్, పరుశరాములు, మోహన్ ,అభిలాష్ తదితరులు పాల్గొన్నారు

# నేడు మండల కేంద్రంలో ఉచిత గుండె వైద్య శిబిరం

**సూర్య - కథలాపూర్**

నేడు మండల కేంద్రంలోని గుడేటి కాపు సంఘ భవనంలో మండల లయన్స్ క్లబ్ ఆద్వర్యంలో ఉచిత గుండె వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్టు మంగళ వారం లయన్స్ క్లబ్ అధ్యక్షుడు పిడుగు సంజీవ రెడ్డి తెలిపారు. కరీంనగర్ మెడికవర్ హాస్పిటల్ ఆద్వర్యంలో చిన్న పిల్లల నుండి పెద్ద వయస్సు గల వారందరికి ఉచితంగా ఎత్తు, బరువు, బిపి, అర్ధ బి ఎస్, ఈ సి జి, 2డి ఎకో లాంటి పరీక్షలు నిర్వహిస్తారని, అవసరమైన వారికి గుండె ఆపరేషన్ ఉచితంగా చేస్తారని అన్నారు.ఈ అవకాశం ను మండల ప్రజలు వినియోగించుకోవాలని కోరారు.



# ఉపాధ్యాయుల అసంబద్ధమైన సర్దుబాటును వెంటనే సవరించాలి

## - డిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు దొంతుల శ్రీహరి

**సూర్య, ఇల్లంతకుంట**

జిల్లాలోని ఉపాధ్యాయుల అసంబంద్ధమైన సర్దుబాటును వెంటనే సవరించాలని డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ (డిటిఎఫ్)జిల్లా అధ్యక్షులు దొంతుల శ్రీహరి అన్నారు. మంగళవారం డిటిఎఫ్ మండల శాఖ అధ్యక్షులు తూంకుంట నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని గాలిపల్లి, కందికట్కూరు, పోత్తురు,వివిధ గ్రామాల్లోని పాఠశాలల్లోచేపట్టారు.ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా అధ్యక్షులు దొంతుల శ్రీహరి మాట్లాడుతూ ఉపాధ్యాయుల అసంబద్ధమైన సర్దుబాటును వెంటనే సవరించాలని జిల్లా విద్యాశాఖను డిమాండ్ చేశారు. అలాగే నెలల తరబడి పేరుకుపోతున్న సప్లమెంటరీ బిల్స్ ను వెంటనే చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్ర కౌన్సిలర్ ఆర్.రామేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ ప్రకారంగా 317 బాధితులకు సత్వర న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. మండల శాఖ అధ్యక్షులు తూము కుంట నరేందర్ రెడ్డి మాట్లాడుతూ 5 డిఏ బకాయిలకు గాను కేవలం ఒకే ఒక డిఏ ఇచ్చి, అదికూడా సిపిఎస్ వారికి 17 వాయిదాలుగా చెల్లించడం చాలా విచారకరమని నిరసన తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిలర్లు మధు, కృష్ణారెడ్డి, అశోక్ రెడ్డి,ఏస్ రమేష్, స్వామి రెడ్డి పాల్గొన్నారు.

# ప్రజలకు ఉపయోగపడేలా సమగ్ర సర్వే చేపెట్టాలి

**సూర్య జగిత్యాల**





ప్రజలకు ఉపయోగపడే విధంగా,ఎలాంటి తప్పులు లేకుండా అధికారులు సమగ్ర సర్వే చేపట్టాలని ఐద్వా జగిత్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి వెల్గొండ పద్మ అన్నారు. మంగళవారం జగిత్యాలలో విలేకరులతో మాట్లాడుతూ నేటి నుండీ జరిగే తెలంగాణ సమగ్ర కుటుంబ సర్వేను ప్రభుత్వ అధికారులు పేద వారికి, మధ్యతరగతి, సామాన్య కుటుంబాలకు ఎలాంటి నష్టం కలుగకుండా సర్వే ఫామ్ లో తప్పులు లేకుండా నమోదు చేయాలన్నారు. చిన్న విషయం తప్పుగా నమోదు చేసిన అది పేద మధ్యతరగతి, సామాన్య కుటుంబాలకు నష్టం కలిగిస్తుందని తెలిపారు. గతం బీఆర్ ఎస్ ప్రభుత్వం అధికారంలోనికి రాగానే సమగ్ర సర్వేను చేసిందని, ఆ సర్వే పేదలు, మధ్య తరగతి, సామాన్య కుటుంబాలకు నష్టం కలిగించిందని ఆరోపించారు. గ్యాస్ కనెక్షన్ లేకున్నా ఉన్నట్టుగా, ఉండటానికి ఇల్లు స్థలం లేకపోయినా, ఇల్లు స్థలం ఉన్నట్టు గా, సమగ్ర సర్వే ఫామ్ లో ఇలాంటి ఎన్నో తప్పులు నమోదు చేశారని దాంతో పేదవారు ఎమ్మార్వో ఆఫీస్ ల చుట్టూ తిరిగిన ఆ తప్పులు సరికావడంలేదని పద్మ పేర్కొన్నారు. ప్రభుత్వం నుండి కరెక్షన్ ఆప్షన్ వస్తే చేస్తాము0టూ అధికారులు దటవేస్తున్నారని ఆమే మండిపడ్డారు. ఇలాంటి తప్పుడు నమోదు వల్ల ప్రభుత్వం సంక్షేమ పథకాలకు అనర్హులు అని ప్రభుత్వ అధికారులు తేల్చి చెప్పడంతో వారు నిరాశ చెందుతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. ప్రతి 5 సంవత్సరాలకు ఒకసారి జరుగ్వాల్సిన సర్వే దాదాపు 10 సంవత్సరాల తరువాత కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిందని, ఈ సర్వే ప్రతి కుటుంబానికి ప్రయోజనకారిగా ఉండాలని ,అందుకు సర్వే సిబ్బంది జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు.

# ఛలో హైదరాబాద్ కు తరలిన ఆటో యూనియన్

## - ఆటో కార్మికులకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని డిమాండ్

**సూర్య కోనరావుపేట**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆటో కార్మికులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఆటో జేఏసీ ఆధ్వర్యంలో హైదరాబాదులో నిర్వహించే మహాధర్నాకు కోనరావుపేట మండల ఆటో యూనియన్ సభ్యులు మంగళవారం తరలి వెళ్లారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ....మహిళలకు ఉచిత బస్సు ప్రయాణంతో ప్రభుత్వం ఆటో కార్మికుల పొట్టగొట్టిందన్నారు. ప్రభుత్వం ఆటో కార్మికులకు జీవితాలతో ఆడుకోకుండా వెంటనే ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు మహా ధర్నాకు కోనరావుపేటకు చెందిన జై హనుమాన్ ఆటో యూనియన్ సభ్యులు భారీగా తరలి వెళ్లారు.

